


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


ఐపిఎల్ షెడ్యూల్ విడుదల





సంపుటి : 14 సంచిక :88 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 28-03-2026 పేజీలు :12 వెల :03/-


## సీఎం రేవంత్ రెడ్డితో లక్ష్మీ మంచు భేటీ



తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డితో సినీ నటి, టీచ్ ఫర్ చేంజ్ వ్యవస్థాపకురాలు లక్ష్మీ మంచు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. దేవేంద్ర విద్యాలయ డైరెక్టర్ విజయేందర్ గౌడ్‌తో కలిసి జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్" కార్యక్రమంపై సహకార అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న సమగ్ర రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్య అందించే ప్రభుత్వ లక్ష్యంతో టీచ్ ఫర్ చేంజ్ కార్యక్రమాలను అనుసంధానించే అంశంపై ప్రధానంగా చర్చ జరిగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, సమాన విద్యా వాతావరణాన్ని కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా ఉంది. లక్ష్మీ మంచు ఈ సందర్భంగా తమ సంస్థ చేస్తున్న సేవలను వివరించారు. ముఖ్యంగా పఠనాభివృద్ధి, డిజిటల్ లెర్నింగ్, పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధ్యాయుల సామర్థ్య పెంపు వంటి రంగాల్లో టీచ్ ఫర్ చేంజ్ చేస్తున్న కృషిని వివరించారు. సమగ్ర పాఠశాలల రూపకల్పన, అమలు దశల్లో సహకరించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆధునిక సదుపాయాలతో ప్రపంచ స్థాయి విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలనే తన దృష్టిని వెల్లడించారు. అత్యాధునిక ప్రయోగశాలలు, నివాస వసతులతో కూడిన పాఠశాలల ద్వారా విద్యా అసమానతలను తగ్గించి సామాజిక సమైక్యతను పెంపొందించాలనే లక్ష్యాన్ని వివరించారు.

## రాష్ట్రం అంతా భక్తి మయం



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం అపూర్వ వైభవంతో నిర్వహించబడింది. ఈ మహోత్సవం సందర్భంగా గోదావరి తీర ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక కాంతులతో వెలుగొందగా, భక్తుల జై శ్రీరామ్ నినాదాలతో క్షేత్రం మారుమోగింది. దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు ఈ దివ్య కళ్యాణాన్ని ప్రత్యక్షంగా వీక్షించి భక్తి పరవశంలో మునిగిపోయారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించడం ద్వారా సంప్రదాయాన్ని ప్రతిష్టాత్మకంగా నిలబెట్టారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఐశ్వర్యం కోసం ప్రార్థనలు చేశారు.మిథిలా స్టేడియంలో అంగరంగ వైభవంగా జరిగిన ఈ తిరుకల్యాణ మహోత్సవంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, వాకిటి శ్రీహరి తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఉన్నతాధికారులు, పోలీసు శాఖ అధికారులు, పెద్ద ఎత్తున భక్తులు హాజరై ఈ దివ్య ఘట్టాన్ని సాక్షిగా చూశారు. వేదమంత్రాల నడుమ జరిగిన సీతారాముల కళ్యాణం భక్తులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లింది.

## డయాగ్నోస్టిక్ పరీక్షలపై నియంత్రణేది

పార్లమెంటరీ ప్యానెల్ వెల్లడి



న్యూఢిల్లీ : భారత్ లో డయాగ్నస్టిక్ టెస్టులు, స్కానింగ్ సేవలపై ధరల నియంత్రణ లేకపోవడంతో రోగులు భారీగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పేర్కొంది. భారత్లో ఔషధాలు, కార్డియాక్ స్టెంట్ల వంటి కొన్ని వైద్య అంశాలపై నియంత్రణ ఉన్నప్పటికీ.. ఆరోగ్య ఖర్చుల్లో పెద్ద భాగమైన డయాగ్నస్టిక్ టెస్టులు, మెడికలు పరికరాలు మాత్రం ఇంకా నియంత్రణలో లేవు. దీంతో రోగులపై నేరుగా ఖర్చు పెరుగుతోంది.ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ అవసరం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ మెడికల్ డివైజ్ల కోసం ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించింది.

## గ్రామ, వార్డు కార్యాలయాల పనితీరుపై సర్వే




స్వర్ణ గ్రామ, వార్డుల పనితీరును పరిశీలించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆ శాఖ డైరెక్టర్ ఎం. శివప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. స్వర్ణ గ్రామం, వార్డు కార్యాలయాల సేవల నాణ్యతను మెరుగుపర్చేందుకు ఆర్గనైజేషన్ ఫెర్ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టమ్ (ఒపిటిఎస్) అమల్లోకి తీసుకువస్తున్నట్లు ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ విధానంపై అమలుపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. ఈ కొత్త విధానంలో భాగంగా, ప్రతి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో క్యూఆర్ కోడ్ ఆధారిత పబ్లిక్ ఫీడ్బ్యాక్ సిస్టమ్ ఏర్పాటు చేయనున్నారు.

## నయారా ఎనర్జీ పెట్రో మంట




డీజిల్‌పైనా రూ.3 పెంపు

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద ప్రయివేటు ఇంధన రిటైలర్ నయారా ఎనర్జీ వాహనదారులకు గట్టి షాక్ ఇచ్చింది. గురువారం నుంచి ఇంధన ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్ లీటరుకు రూ.3 మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణం గా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరగడంతో ఆ భారాన్ని వినియోగదారులపైకి మళ్లించాలని నిర్ణయించినట్లు ఆ సంస్థ పేర్కొంది. ఈ ధరల పెంపు స్థానిక పన్నులు ఆధారంగా రాష్ట్రాల వారీగా మారుతూ ఉంటుంది. కొన్నిచోట్ల పెట్రోల్ ధర రూ.5.30 వరకు పెరిగే అవకాశం ఉంది. రష్యాకు చెందిన రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ భారత్‌లో 6,967 పెట్రోల్ పంపులను కలిగి ఉంది. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై దాడులు ప్రారంభమైనప్పటి నుండి అంతర్జాతీయ చమురు ధరలు సుమారు 50 శాతం పెరిగాయి.

## కనులపండువగా ధ్వజారోహణం



ఒంటిమిట్ట ఒంటిమిట్టలోని పురాతన చారిత్రక ప్రాశస్త్యం గల శ్రీ కోదండరామస్వామివారి ఆల యంలో శుక్రవారం ఉదయం ధ్వజా రోహణంతో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారం భమయ్యాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ లగంలో పాంచరాత్ర ఆగమశాస్త్రబద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకణబట్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిం చారు. ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసు కొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, నేత్రో న్మీలనం నిర్వహిం చారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృ తాభిషేకం చేసినట్టు చేశారు. ఇంద్రాది సకల దేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి ధ్వజా రోహణం నిర్వహించారు.

## రైతాంగాన్ని ఆదుకునేనా



కడప ప్రతినిధి ఉమ్మడి జిల్లా రైతాంగం ధరల పతనం సమస్యతో సతమతమవుతోంది. రబీ సీజన్‌లో వరి, వేరుశనగ, బుడ్డశనగ, మొక్కజొన్న పత్తి, ఉద్యాన పంటలైన అరటి, చీనీ, టమోటా, పసుపు పంటల ప్రధానమైనవి. పంట కోత దశలో లభించే దిగుబడులకు ఆశించిన ధర లభించని నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది. ధరల స్థిరీకరణ నిధి సహాయంతో రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఏర్పడింది. కీలకమైన అంశంపై సమగ్రంగా చర్చించి తీర్మానం చేయాల్సిన అవసరం ఉంది. అకాల వర్షం ధాటికి జిల్లాలో సుమారు 100 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది. ప్రభుత్వం నష్టపోయిన రైతులకు సకాల ంలో పరిహారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కడప జిల్లాలో 3.26 లక్షలు, అన్నమయ్య జిల్లాలో 68,367 ఎకరాల్లో పంటల సాగు ఊపందుకుంది. రబీలో అరటి, చీనీ, బొప్పాయి, పత్తి, మొక్కజొన్న దిగుబడులన్నీ ఒక్కసారిగా రావడంతో ధరల సమస్య ఏర్పడింది. ప్రభుత్వమే ఉత్పానలను కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సర్కారుకు చెడ్డపేరు వస్తోందనే సంగతిని అధికారులు, రాజకీయ నాయకత్వం గుర్తించాల్సిన అవసరం ఉంది.

## ట్రాన్స్‌జెండర్ల బిల్లును వ్యతిరేకించిన జయా బచ్చన్



న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో ట్రాన్స్‌జెండర్ల హక్కుల సవరణ బిల్లు-2026 ఆమోదం పొందింది. అయితే ఈ బిల్లును సమాజ్‌వాది పార్టీ ఎంపి జయా బచ్చన్ వ్యతిరేకించారు. రాజ్యసభలో ఈ బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో.. అధికారపక్ష ఎంపీలు అడ్డుకోగా.. ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లుపై ఆమె మాట్లాడుతూ.. కేంద్రం తీసుకొచ్చిన ఈ కొత్త బిల్లు అశాస్త్రీయంగా ఉంది. ట్రాన్స్‌జెండర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని జయా మండిపడ్డారు. ముఖ్యంగా ట్రాన్స్‌జెండర్లు తమ గుర్తింపును నిరూపించుకోవడానికి మెడికల్ బోర్డు సర్టిఫికేట్ పొందాలనే నిబంధనను ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలు నిజంగా తీరాలంటే వారి వర్గం నుంచే ఒకరిని పార్లమెంట్‌కు నామినేట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## సముద్రంలో 600 కి.మీ మేర చమురు

**జలచరాలకు ప్రమాద ఘంటిక**



మెక్సికో : గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో 600 కి.మీ మేర భారీ స్థాయిలో చమురు తెట్టు ఏర్పడటం ఆందోళన కలిగిస్తోంది. చమురు తెట్టు విస్తరించి సముద్ర జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు మెక్సికో అధికారులు వెల్లడించారు. దీనివల్ల ఏడు ప్రకృతి సంరక్షణ ప్రాంతాలతో సహా సముద్రంలోని జీవరాశులపై పెను ప్రభావం పడిందన్నారు. రెండు సహజ చమురు ఊటలు, ఓ చమురు నౌక సముద్రంలో బోల్తాపడడం వల్ల ఈ ముప్పు సంభవించిందన్నారు. మెక్సికోలోని వెరాక్రూజ్ ప్రాంతంలో సహజంగా చమురు బయటకు వచ్చే పైప్‌లైన్ దెబ్బతింది. దీంతో లీకైన చమురు నదుల ద్వారా సముద్రంలోకి చేరి, సుమారు 200 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని దాటి మొత్తం 600 కిలోమీటర్ల వరకు వ్యాపించింది.

## ముడి సరుకుల కొరత



న్యూఢిల్లీ : అమెరికా సామ్రాజ్యవాదంతో పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత పారిశ్రామిక రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి మూసివేత కారణంగా అంతర్జాతీయ సరఫరా గొలుసులో తలెత్తిన ఆటంకాలు స్టీల్, అల్యూమినియం, టెక్స్‌టైల్, రసాయన రంగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. ముడి సరుకుల రవాణా నిలిచిపోవడం, ఎల్‌పిజి, పిఎన్‌జి వంటి గ్యాస్ కొరత ఏర్పడటంతో ఉత్పత్తి వ్యయం పెరగడమే కాకుండా.. కొన్ని పరిశ్రమలు తమ ఉత్పత్తి గంటలను తగ్గించుకుంటున్నాయి. యూరప్ నుండి రావాల్సిన ఫ్లాక్స్ వంటి ముడిసరుకు నిలిచిపోవడంతో ప్రముఖ టెక్స్‌టైల్ కంపెనీలు కేవలం నెల రోజులకు సరిపడా నిల్వలతోనే కాలం వెళ్లదీస్తున్నాయి. "బెల్జియం, ఫ్రాన్స్ నుండి రావాల్సిన ముడిసరుకు ఫ్లాక్స్ కంటైనర్లు గత 20 రోజులుగా జెబల్ అలీ పోర్టులో చిక్కుకుపోయాయి. మా వద్ద కేవలం 30 రోజులకు సరిపడా స్టాక్ మాత్రమే ఉంది.

# జనంలో ఒకడిగా.. మన శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని ఒక చాయ్ కేఫ్ లో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సామాన్యుడిలా సందడి చేశారు. హోదాను పక్కన పెట్టి, అందరితో కలిసి చాయ్ తాగుతూ సరదాగా ముచ్చటిస్తూ అందరిలోనూ కొత్త ఉత్సాహాన్ని నింపారు. కులమతాలకు అతీతంగా అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. శిల్పా రవిరెడ్డి అధికారం ఉన్నా లేకపోయినా ఎప్పుడూ ప్రజల మనిషే అని నిరూపించుకున్నారు.

## వైసిపి నాయకుడు పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

నంద్యాల మండలంలోని పుసులూరు గ్రామం వైఎస్ఆర్సిపి నాయకుడు పుల్లయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. నేడు మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పుసులూరు గ్రామంలో వారి నివాసానికి వెల్లి పుల్లయ్య కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. గ్రామంలో పార్టీ కోసం ఎంతో కృషి చేశారని వారి కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరియు శిల్పా కుటుంబం అండగా ఉంటుందని పుల్లయ్య కుటుంబానికి భరోసానిచ్చారు.. ఈ కార్యక్రమంలో నంద్యాల అసెంబ్లీ ఆర్ ఐ టి వింగ్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపిటిసి ముక్కర సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ రామసుబ్బయ్య, సుధాకర్ రెడ్డి, మరియు గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి మహిళా కూలి మృతి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 28:**

బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన భూమా వెంకట లక్ష్మమ్మ అనే ఉపాధి మహిళ శుక్రవారం తెల్లవారుజామున నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందింది. రెండు రోజుల క్రితం గ్రామంలో ఉపాధి పనికి వెళ్లిన వెంకట లక్ష్మమ్మ పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తూ ప్రమాదవశాత్తు వాహనం పై నుండి కింద పడింది. ఆమెను వెంటనే నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందింది. ఈ సంఘటన తెలిసిన వెంటనే వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమాయదులపల్లి గ్రామాన్ని సందర్శించి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. వెంకట లక్ష్మమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డేవిడ్ కుళాయి స్వామి సుబ్బరాయుడు రామచంద్రుడు తదితరులు వెంకట లక్ష్మమ్మ కుటుంబాన్ని పరామర్శించారు.

# రామనామ ఉచ్చరణ పాపాల సంహరణ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 27:**

రామ నామాన్ని ఉచ్చరిస్తే పాపాలు సంహరణ అవుతాయని రామనామ స్మరణ మిక్కిలి జ్ఞానాన్ని జన్మరాహిత్యాన్ని కలిగిస్తుందట. రామ నామాన్ని ఉచ్చరించేటప్పుడు"రా" అనగానే మనం నోరు తెరుచుకుని లోపల పాపాలన్నీ బయటకు వచ్చి ఆ నామం యొక్క అగ్నిజ్వాలలో పడి దహించుకొని పోతాయట. "మ" అనే అక్షరం ఉచ్చరిస్తే మన పెదవులు మూసుకుని ఉంటాయి కాబట్టి మనకు కనిపించే ఆ పాపాలు లోనికి ప్రవేశించలేవట. ఇలా రామనామం యొక్క ప్రాముఖ్యత గురించి ఎన్నో విధాలుగా పండిత పామరులు చెబుతూ ఉంటారు. శ్రీరామనవమి హిందువులకు ముఖ్యమైన పండుగ. శ్రీరాముడు వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి గురువారం నాడు పునర్వాసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగా అభిజిత్ ముహూర్తంలో తృతయుగంలో జన్మించాడు అని చెబుతారు. ఆ మహనీయుని జన్మదినం సందర్భంగా నవమి పండుగను జరుపుకుంటారు. 14 ఏళ్ల అరణ్యవాసం తర్వాత అయోధ్యకు చేరుకున్న శ్రీరాముడికి పట్టాభిషేకం కూడా చైత్ర శుద్ధ నవమి నాడు జరిగిందని ప్రజల విశ్వాసం. సీతారాముల కళ్యాణం జరిగింది కూడా ఈనాడే కాబట్టి రామరాజ్యంలో ప్రజలు సిరిసంపదలతో ఉంటారనేది హిందువుల నమ్మకం. రాముడు జన్మించింది మధ్యాహ్నం కాబట్టి ఆ సమయంలోనే ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహిస్తారు. శ్రీరామ నవమి వేసవిలో వచ్చింది కాబట్టి వేసవిలో సూర్యుడు ఉత్తరార్థ గోళానికి చేరువగా వస్తాడు. రాముడు జన్మదిన సందర్భంగా కల్యాణోత్సవం సందర్భంగా కూడా గ్రామాలలో పేద మధ్య తరగతి ఉన్నత కుటుంబాలు అన్న తారతమ్యం లేకుండా అందరూ పండుగ సంబరాలు జరుపుకుంటారు. ఆయా గ్రామాలలో ఎడ్లబండ్లు కట్టి కేరింతల నడుమ రకరకాల రంగులు చల్లుకొని సంబరాలు మునిగి తేలారు. బండి ఆత్మకూరు మండల పరిధిలోని ఏ కోడూరు, ఈర్లపాడు,రామాపురం, లింగాపురం, నారాయణపురం, సంత జూటూరు తదితర గ్రామాలలో అత్యంత వైభవంగా, ఘనంగా శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించారు. బండి ఆత్మకూరు లోని ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ లా జరిగింది. కళ్యాణ





అనంతరం ఆలయాల్లో భక్తులకు పానక పందే లు నిర్వహించే కార్యక్రమాన్ని చేపట్టారు.

# చల్లగిరిగెలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా పట్టాభిరామ స్వామిని దర్శించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**పోరుమామిళ్ల మార్చి 27 (పల్లె వెలుగు)**

వైఎస్ఆర్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం చల్లగిరిగెల గ్రామంలో వెలసిన శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదిన వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, వారి సతీమణి తులసమ్మ, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన నాయకులకు వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో నాయకులను సత్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చల్లగిరిగెలలోని ఈ దేవాలయం వేల సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగిన పవిత్ర క్షేత్రమని తెలిపారు. కలియుగ ఆరంభంలో పాండవుల మనవడు జనమేజయ మహారాజు ఈ ఆలయాన్ని ప్రతిష్ఠించారని పేర్కొన్నారు. ఆలయానికి దక్షిణ ముఖద్వారం ఉండటం ప్రత్యేకతగా వివరించారు. సమీపంలోని మామిడికోన ప్రాంతం నుండి ఋషులు వచ్చి స్వామివారిని పూజించేవారని స్థానిక విశ్వాసం ఉందని గుర్తుచేశారు.ఇక్కడ శ్రీరామచంద్ర స్వామి పద్మాసనంలో ధ్యానముద్రతో కూర్చుని ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామికి బ్రహ్మవిద్యా రహస్యాన్ని ఉపదేశిస్తున్నట్లుగా విగ్రహాలు ఉండటం అరుదైన ఆధ్యాత్మిక విశేషమని తెలిపారు. నల్లసేనపు రాతితో తయారైన సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వాముల విగ్రహాలు భక్తులను ఆకర్షిస్తున్నాయని చెప్పారు. ఆలయం చుట్టూ ఉన్న సహజ సౌందర్యం, శిల్పకళ ఈ క్షేత్రానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయని వివరించారు.గత 60 సంవత్సరాలుగా విశ్వశాంతి, లోకకళ్యాణం కోసం నిర్వహిస్తున్న సప్తాహ భజన మహోత్సవాలు ఆలయ ప్రాముఖ్యతను తెలియజేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఆదివారం భక్తులు పంటల క్షేమం కోసం తీర్థప్రసాదాలను తీసుకెళ్లి పొలాల్లో చల్లడం ఈ క్షేత్రంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఉగాది నుండి శ్రీరామనవమి వరకు జరిగే ఉత్సవాలు ప్రతి సంవత్సరం వైభవంగా జరుగుతున్నాయని వెల్లడించారు. శ్రీరాముని





ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం కలగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మిరెడ్డి నగర్ గ్రామ లో. శ్రీ రామ నవమి కళ్యాణ వేడుకలు



**దొర్నిపాడు మార్చి 27 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు మండలంలోని అమ్మిరెడ్డి నగర గ్రామంలో శ్రీరామనవమి పండుగ ను పురస్కరించుకొని పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు, వేడుకల్లో భాగంగా మహిళల కోలాటం సీతారాముల ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవాలను కుల మత రాజకీయాలకు అతీతంగా పండగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు, సీతారాములకల్యాణ మహోత్సవం లో ఆళ్లగడ్డనియోజక వర్గ తెలుగు దేశం పార్టీసీనియర్ నాయకుడు. భార్గవ రామ్ నాయుడుపాల్గొని పూజలు నిర్వహించారు, అనంతరం గ్రామస్థులు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రన్ని ప్రారంభించారు, గ్రామం లో ఉన్నా సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు అనంతరం శ్రీ రామ నవమి వేడుకల్లో. భాగంగా గ్రామ పుర విధుల గుండా పల్లకి మహోత్సవం కోలాటం కార్యక్రమాలు జరిగాయి ఈ కార్యక్రమం లో. యస్ ఐ శ్రీకాంత్, చక్రవర్తినాయుడు.లక్క మారుతీ రెడ్డి.





నెక్కంటి సురేష్. లక్కు చంద్రశేఖర్ రెడ్డి కోదండరామయ్య, నరసారెడ్డి భాస్కర్ రెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ఉద్యమిద్దాం

-డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు

పల్లె వెలుగు :

డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిణమించింది. దేశ అభివృద్ధిలో చోదక శక్తిగా నిలిచిన యువత డ్రగ్స్ ఆల్కహాల్ మాదక ద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటున్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగం యువత వినాశన కరంగ మారింది ఆశలు ఆకాంక్షలు కన్న కలలు విచ్చిన్నమై కుటుంబాలలో ఆనందకరమైన జీవితానికి అవరోధం కావడం శోచనీయం.ఐ'రా'స జూన్26 న ప్రపంచ డ్రగ్స్ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపాలని 1987 నుండి ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం అరికట్టేందుకు సభ్య దేశాల ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీచేస్తూ మాదక ద్రవ్యాల మహమ్మారికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తుంది. . డ్రగ్స్ మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాల వినియోగం రావాణా వల్ల ఏర్పడే దుష్ఫలితాల పట్ల ప్రజలకు పౌరసమాజానికి అవగాహన చైతన్యం కలిగించడం ముఖ్య ఉద్దేశం పత్రికల్లో మీడియాలో డ్రగ్స్. మాదక ద్రవ్యాల వినియోగం వార్తలు సమాజాన్ని కలవర పెడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ మాఫియా రాజ్యమేలుతుంది. చిన్న పట్టణాల నుంచి మెట్రోపాలిటన్ నగరాలకు డ్రగ్స్ వ్యాపారం మూడు పువ్వులు అరవై కాయలుగా కొనసాగుతుంది స్కూల్ కాలేజీ యూనివర్సిటీలు డ్రగ్స్.విక్రయ కేంద్రాలుగా విలసిల్లుతున్నాయి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వ్యాపారం మాఫియా యువతను నిర్వీర్యం చేస్తూ లక్షల కోట్ల చీకటి వ్యాపారం చేస్తున్నాయి. యువత మత్తు కు ఆకర్షితులై మత్తు నుండి బయట పడలేక తమ జీవితాలను బలిచేసుకుంటున్నారు. కొంత మంది ఆత్మహత్యలకు పాల్పదుతున్నరు.పెరిగిన డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగంలిప్రపంచవ్యాప్తంగా దాదాపు 269 మిలియన్ల మంది మాదక ద్రవ్యాలకు బానిస అయ్యారని నివేదికలు వెల్లడించాయి. వీరే కాకుండా ఎప్పుడన్నా ఒకసారి వినియోగించేవారు 5.5% మంది ఉన్నారు. దేశంలో మద్యం వినియోగించే వారు16 కోట్ల మంది గంజాయి 3.1 కోట్లు హీరోయిన్ 2.8 కోట్లు కోకైన్ ఇతర మత్తుపదార్తాలు 1.18 కోట్ల మంది వాడుతున్నారని నివేదికలు వెల్లడిస్తున్నాయి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచ వ్యాప్తంగా 2004లో 21 శాతం వాడుతుంటే నేడు 29.5% పెరిగిందని యు'ఎన్'ఒ'డి'సి విడుదల చేసిన నివేదిక తెలిపింది .ఈ నివేదిక ప్రకారం మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ప్రపంచ వ్యాప్తంగా అర మిలియను మంది 2019లో మరణిస్తే ఇండియాలో జరిగిన ఆత్మహత్యల్లో ఎక్కువ శాతం ఈ కోవకు చెందినవేనని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు ఉపయోగించే వారు 0.71 శాతం ఉంటే ప్రపంచ సగటు కంటే ఎక్కువగా మన దేశంలో 2.65% ఈ ప్రమాదకరమైన డ్రగ్స్ వాడుతున్నారని నివేదిక పేర్కొంది 1985లో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టాన్సెస్ చట్టం ప్రకారం మాదద్రవ్యాలు కలిగి ఉండటం సరఫరా ఉత్పత్తి చట్టరీత్యా నేరం అయినప్పటికీ ఈరోజు మనదేశంలో విచ్చల విడిగా డ్రగ్స్ దొరుకుతూనే ఉన్నాయి. వాడకం పెరుగుతుంది ఇంతటి ప్రమాదకరమైన సమస్య రోజురోజు కు తీవ్రమవుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. దీని కోసం తక్షణ పరిష్కారం కోసం ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి. నిరంతర అప్రమత్తత డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగం డాగ్స్ అక్రమ రవాణా కు వ్యతిరేకంగా జరిగే



కార్యక్రమాలు ఒక రోజు కాకుండా నిరంతరం జరగాలి. వీటివల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించాలి. ఈ సమస్య పరిష్కరించడానికి సమర్థవంతమైన పాలన చట్టబద్ధమైన విధానాలను రూపొందించాలి. ప్రభుత్వాలు స్థానిక సంస్థలు మహిళా సంఘాలు పౌర సమాజం స్వచ్చంధ సంస్థలు మాదక ద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు కార్యక్రమాలు పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలి .డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక సమాచారాన్ని పంచుకోవాలి మాదకద్రవ్యాలు సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రభుత్వాలు రాజ్యాంగ వ్యవస్థలు ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు విద్యావేత్తలు సమిష్టిగా కృషి చేయాలి ఒక్కరోజు మాత్రమే దీని గురించి ఆలోచించి మర్చిపోకూడదు అక్రమ రవాణా ఎదుర్కోవడానికి అంతర్జాతీయంగా దేశాల మధ్యన సహకారం అవసరం. వ్యక్తులు కుటుంబాలు సమాజాలపై మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి అవగాహన చైతన్యం కలిగించాలి .నివారణ చికిత్స పునరావా స కార్యక్రమాలను ప్రోత్సహించాలి . మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాల్లో ప్రజలందరూ సంపూర్ణ భాగస్వాములై డ్రగ్స్ రహిత సమాజం యొక్క ప్రాముఖ్యతను ప్రచారం చేయాలి . వర్క్ షాపలు సదస్సులు చర్చలు ఏర్పాటు చేయాలి. మత్తు పదార్థాలు కు వ్యతిరేకంగా ప్రచారం చేసే వ్యక్తులను సంస్థలను అవార్డులుఇచ్చి ప్రోత్సహించాలి. పాఠశాలలు కళాశాలలో డ్రగ్స్ ప్రభావాలు గురించి సదస్సులు నిర్వహించాలి. నైతిక విద్యను పాఠ్యాంశంలో ప్రవేశపెట్టి డ్రగ్స్ రహిత ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించే విద్య బోధన పాఠ్య ప్రణాళికలు అమలు చేయాలి. కాశ్మీర్ మాదక ద్రవ్యాల ప్రభావం కాశ్మీర్ ప్రాంతములో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగానికి యువత బానిసలుగా మారిపోతున్నారు. జమ్ము కాశ్మీర్లో దాదాపు 10 లక్షల జనాభా వుంటే 8 శాతం ప్రజలు గంజాయి ఓపియాయిడ్లు వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడ్డారు ఈ సమాచారాన్ని కేంద్ర మంత్రి పార్లమెంట్లో వెల్లడించారు. రేహబి లేషన్ కొరకు వచ్చే రోగుల సంఖ్య ఓ 10 ఏళ్లకు ముందు రోజుకు 10బి 12 డ్రగ్స్ అడ్డిక్షన్ కేసులు వచ్చేవి ఇప్పుడు 150బి 200 కేసులు వస్తున్నాయి ఇది ఆందోళన కలిగించే విషయం అని సైక్రటిస్ట్ డాక్టర్ ప్రొఫెసర్ యాసిర్ రాధార్ ప్రకటించారు. దేశంలో చాలా చోట్ల డ్రగ్స్ మాదక ద్రవ్యాల వ్యసారం విస్తిరించి వుంది. ఐ 'రా'స నివేదిక డ్రగ్స్ అంచనా ఐక్య రాజ్య సమితి నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 157 దేశాల్లో గంజాయి సాగు అవుతుంది. దేశంలో అనేక రాష్ట్రాలలో ఈ సమస్య తీవ్రంగా వుంది ఈశాన్య రాష్ట్రాలు అంతర్జాతీయ పోర్టులు ప్రైవేట్ పోర్టులు ద్వారా ఎక్కువ సప్లయ్ అవుతుంది కృష్ణా పట్నం పోర్టు శంషాబాద్ ఎయిర్ పోర్టులో డ్రగ్స్ మాదక ద్రవ్యాలు పట్టుబడుతున్నాయి. అభివృధి చెందుతున్న పేద దేశాలలో ఈ వ్యాపారం ఎక్కువగా జరుగుతుంది. ప్రపంచీకరణ కార్పొరేటీకరణ ప్రభావం వల్ల డాగ్స్ వ్యాపారం విస్తరిస్తుంది. 20 30 నాటికి మాదకద్రవ్యాల వ్యాపారం 11% పెరిగిపోతుందని ఐ'రా'స నివేదిక పేర్కొంది. ఆకలి 'దారిద్రం 'పేదరికం నిరుద్యోగం' వైద్యం అందకపోవడం లాంటి అనేక సమస్యలతో సతమవుతున్న ప్రజలను కార్పొరేట్ సంస్థలు మాదకద్రవ్యాల వ్యాపారంతో దేశాన్ని దోచుకోవడంతో పాటు యువతను నిర్వీర్యం చేస్తున్నారు. మత్తుకు బానిస లైన యువత డాగ్స్ ను పొందడం కోసం అనేక ఘాతకాలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. యువత హింసకు దోపిడీకి పాలుపడుతున్నారు. హింస పెరిగిపోతుంది. కార్పొరేట్ సంస్థల ప్రభుత్వాలు అండగా నిలవడం కరోన మహమ్మారి ప్రపంచాన్ని వనణికించిన సమయంలోను కార్పొరేట్ల దందాను ప్రభుత్వాలు అరికట్టలేకపోయాయి. ఉచిత వాక్సిన్ అందించి ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ప్రవర్తించి కాసులు దండుకునేందుకు దారులు వేసింది. యువత శక్తి నిర్వీర్యం డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం యువతను శారీరకంగా మానసికంగా కుంగ తీస్తుంది.తీవ్రమైన భావోద్వేగాలకు గురిచేస్తుంది. యువ శక్తే దేశ శక్తి అంటున్న ప్రభుత్వాలు యువ శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేసే బలహీన పరిచే మత్తు పదార్థాల మాదక ద్రవ్యాల వైపు పయనిస్తున్న యువతను కట్టడి చేయలేక పోవడం పాలకుల నిలక్ష్యానికి ప్రతీక డ్రగ్స్ వినియోగం వల్ల దేశాభి వృదికి వెన్నెముకగా వుండ వలసిన యువత నిర్వీర్యంఅవుతుంది. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే భౌతిక మానసిక సామాజిక ఆర్థిక నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కలిగించాలి. నషా ముక్త్ భారత్ అభియాన్ పథకం ద్వారా272 జిల్లాలో 13000 మంది వలంటర్లను పెట్టి డ్రగ్స్ అరికట్టాలన్న కార్యాచరణ అమలుకు నోచుకోలేదు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి ప్రభుత్వం పబ్బులు ' క్లబ్బులు సినీ పరిశ్రమలో పాటశాల కళాశాల స్థాయిలో డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించాలి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా కేసులను విచారించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి దోషులకు కటిన శిక్షలు అమలు చెయ్యాలి. ఐటి పరిశ్రమలో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వ్యాపారాన్ని అరికట్టాలి. డ్రగ్స్ అడిక్ట్ గా మారిన యువతకు సమగ్ర వైద్య ఆరోగ్య పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల మీద అవగాహన కలిగించాలి. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడటానికి విధ్య నివారణ చికిత్స చట్టాల అమలుతో కూడిన ఏకీకృత విధానం అమలు చెయ్యాలి. మాదక ద్రవ్యాల దుర్వినియోగం సమాజం ఉమ్మడి సమస్య డ్రగ్స్ రహిత సమాజ స్థాపన ప్రతి పౌరుని సామాజిక బాధ్యత. భవిష్యత్తు తరాలకు డ్రగ్స్ మాదక ద్రవ్యాల బారిన పడకుండా సమగ్ర మాదక ద్రవ్యాల వ్యతిరేఖ వ్యూహాన్ని ప్రభుత్వాలు అనుసరించాలి. ప్రతి పౌరుడు ఆరోగ్యకరమైన సురక్షితమైన ప్రపంచం వైపుకు ప్రోత్సహించిన నాడే డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం రవాణా వ్యతిరేక దినానికి సార్థకత. డ్రగ్స్ మాదక ద్రవ్యాల మహమ్మారి నుండి యువతను రక్షించే చర్యలు ప్రభుత్వం చేపట్టాలి యువతే దేశ భవిత డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం దీక్ష బూనాలి. అందరికీ ఆరోగ్యం లక్ష్య సాధనకు సమగ్ర వైద్య ఆరోగ్య సంరక్షణ సంగ్ర వ్యాహాలను రూపొందించి డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రభుత్వాలు సమాజం ఉద్యమించాలి.

నేదునూరి కనకయ్య

***అధ్యక్షులు***

***తెలంగాణ ఎకనామిక్ ఫోరం***

***కరీంనగర్***

## సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ



పోరుమామిళ్ల మార్చి 27 ( పల్లె వెలుగు)

:వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రెడ్డి నగర్‌లోని కోదండ రామస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పుణ్య వేడుకలో బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పెద్దలు, పట్టణ ప్రముఖులు, భక్తులతో కలిసి సీతారాముల కల్యాణాన్ని ఆమె దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ శ్రీరామచంద్రుని ఆశీస్సులతో ప్రతి ఇంటిలో శాంతి, సౌభాగ్యం, సంతోషం నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, గ్రామ ప్రముఖులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## కలచట్లలో వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు ముఖ్య అతిథిగా బత్తుల రమేష్ రెడ్డి



పల్లె వెలుగు -ప్యాపిలి

స్థానిక కలచట్ల గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక చైతన్యంతో జరిగింది. గ్రామస్తులందరూ ఏకమై నిర్వహించిన ఈ వేడుకకు బత్తుల రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలోని వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య కనుల పండువగా సాగిన సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న బత్తుల రమేష్ రెడ్డి, గ్రామ అభివృద్ధి మరియు ప్రజా సేవలో నిరంతరం పాల్గొనడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, కళ్యాణ మహోత్సవ కమిటీ సభ్యులు బత్తుల రమేష్ రెడ్డిను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, స్వామివారి ప్రసాదాన్ని, ఫోటోను అందజేసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## హోరా హోరీగా జాతీయస్థాయి మహిళల కబడ్డీ పోటీలు

పాణ్యం మార్చి 27 పల్లె వెలుగు :



పాణ్యం మండలం పరిధిలోని సాబ్జాన్ కొట్టాల గ్రామం నందు దస్తగిరి స్వామి ఉరుసు సందర్భంగా నిర్వహించిన జాతీయస్థాయి మహిళల కబడ్డీ పోటీలలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళ జట్లు పాల్గొన్నాయి.ఈ జాతీయస్థాయి కబడ్డీ పోటీలను గ్రామ టిడిపి నాయకుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి మహిళల కబడ్డీ పోటీలు ఫ్లడ్లైట్ల వెలుతురులో న్యాయశాఖ మంత్రివర్యులు ఫరూక్ తనయుడు ఫయాజ్ ప్రారంభించారు.హోరా హోరీగా కొనసాగిన ఈ పోటీలలో మొదటి స్థానం వైజాగ్ జట్టు రూ.40000 బహుమతి,రెండవ స్థానం తమిళనాడు రూ.30000 బహుమతి,మూడవ స్థానం విజయనగరం రూ.20000 బహుమతి నాలుగో స్థానం మైసూర్ రూ.15000 బహుమతి,ఐదవ స్థానం కేరళ రూ.12000 బహుమతి,ఆరో స్థానం తమిళనాడు రూ.10000 బహుమతి,ఏడో స్థానం కావలి రూ.8000 బహుమతి,ఎనిమిదో స్థానం కర్నూలు రూ.6000 బహుమతులు జట్లు గెలుచుకున్నాయి.వీరికి నగదు తో పాటు ట్రోఫీ అందజేశారు.సీఐ కిరణ్ కుమార్ రెడ్డి,ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకున్నారు.సుబ్రహ్మణ్యం,నంద్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కబడ్డీ న్యాయ నిర్ణేతలుగా జాతీయస్థాయి కబడ్డీ పోటీలను ప్రశాంతంగా నిర్వహించారు.ఈ పోటీలను తిలకించడానికి చుట్టుపక్క గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాఠశాలకు ఆట స్థలం కోసం విద్యార్థుల వినతి

పాఠశాలకు ఆట స్థలం కేటాయించాలని టిడిపి ఇన్చార్జిని కోరిన విద్యార్థులు, గ్రామస్తులు

హోళగుంద పల్లె వెలుగు మార్చి 27



మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న చిన్నారుల మనసులో ఒక కోరిక చాలా కాలంగా నిండిపోతోంది "మాకు కూడా ఒక ఆట స్థలం కావాలి." పుస్తకాల మధ్యే పరిమితమైన వారి బాల్యం, మైదానం లేక క్రీడలకు దూరమవుతోంది.ఈ పరిస్థితిని గమనించిన విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠ జ్యోతినీ కలిసి తమ సమస్యను వినిపించారు. "ఆటలతోనే మాకు ఆరోగ్యం, ఉత్సాహం వస్తుంది. మాకు కూడా మైదానం ఉంటే మా ప్రతిభను చూపించగలం" అని చిన్నారులు అభ్యర్థించారు. గ్రామ పెద్దలు కూడా వారి వెంట నిలబడి, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా పాఠశాలకు సమీపంలో ఉన్న ఖాళీ స్థలాన్ని ఆట స్థలంగా కేటాయించాలని కోరారు. విద్యార్థుల మాటలు విన్న ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి స్పందిస్తూ, సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కారం చూపేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల చిరునవ్వులు మైదానంలో విరబూయే రోజు కోసం గ్రామం అంతా ఆశగా ఎదురుచూస్తోంది. వీరితోపాటు ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్లా నబి రసూల్, జనసేన యువ నాయకుడు తాయప్ప ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుంకులమ్మ దేవాలయంలో వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం

**శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా**

**700 మంది పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

శుక్రవారం శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా సుంకులమ్మ వీధిలో ఉన్న ఈ సుంకులా పరమేశ్వరి దేవస్థానం ఉత్సవ మండపంలో శ్రీ సీతారామ కళ్యాణం వైభవంగా నిర్వహించారు.కళ్యాణ దాతలుగా భూమా మల్లికార్జున శెట్టి,బిలకంటి హరినాధ బాబు కుటుంబ సభ్యులు, దేవస్థాన కమిటీ సభ్యులు కలిసి శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిపించారు. ఆలయ పురోహితులు గుండంపాటి వేణుగోపాల శర్మ, దత్తయ్య శర్మ కళ్యాణ క్రతువు నిర్వహించారు. కళ్యాణం అనంతరం పలువురు దాతల సహకారంతో 700 మందికి పైగా భక్తులకు పానకం,వడపప్పు, అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సుంకులా పరమేశ్వరి దేవస్థానం కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవి కృష్ణ, కార్యదర్శి చిమ్మా నాగన్న, ఉపాధ్యక్షులు యంచర్ల నరసింహయ్య, సంయుక్త కార్యదర్శి బైగ్గారి మురళి కృష్ణ, కోశాధికారి బైగ్గారి చిన్న ప్రసాద్, కార్యవర్గ సభ్యులు ఓజా ప్రసాద్, బైగ్గారి సురేష్, మనోజ్, ఓజా సుబ్బయ్య (నాగిశెట్టి) తదితరులు పాల్గొన్నారు.?

# ధర్మానికి శ్రీరాముడు ఆదర్శం : కమిషనర్ పి.విశ్వనాథ్







పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

ధర్మానికి శ్రీరాముడు ఆదర్శంగా నిలిచి, సత్యం, న్యాయం, నీతి మార్గాలను సమాజానికి చూపించిన ఆయన చరితం నేటి సమాజానికీ మార్గదర్శకంగా నిలుస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా నగరంలోని పాతబస్తీ తెలుగు వీధిలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన శోభాయాత్రను కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీరాముని ఆచరణలోని ధర్మం, సహనం, కర్తవ్యనిబద్ధత ప్రతి ఒక్కరూ జీవితంలో అవలంబించాల్సిన విలువలని పేర్కొన్నారు. కుటుంబ, సామాజిక జీవనంలో నైతిక విలువలు పెంపొందినప్పుడే సమాజం శాంతి, అభివృద్ధి దిశగా పయనిస్తుందని చెప్పారు. పండుగలు కేవలం ఆనందోత్సవాలకే పరిమితం కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేసే అవకాశాలుగా భావించాలని సూచించారు. శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో నిర్వహించడం ద్వారా సమాజంలో సౌహార్ద వాతావరణం మరింత బలపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ శేషగిరి శెట్టి, కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష, మాజీ కార్పొరేటర్ రంగస్వామి, కైప పద్మలత, నాయకులు ప్రతాప్ రెడ్డి, హనుమంతు, అనిల్, నవీన్, నిర్వాహకులు భార్గవ్, ప్రేమ్, నవీన్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామానశ్రీ రామ పట్టాభి షేఖం, సీత రామ కళ్యాణం





దొర్నిపాడుమార్చి 27 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడు మండలం లోని ప్రతి గ్రామంలో శ్రీరామనవమి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి రామాలయం నందు శ్రీరాముల పట్టాభిషేకం సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా వేద పండితులు ఘనంగా నిర్వహించారు, అందులో భాగంగా మండలంలోని రామ చంద్ర పురం గ్రామంలోనిశ్రీ కోదండ రామ లయం నందుసీత రామ కళ్యాణ వేడుకలుఘనంగా జరిగాయి కళ్యాణ వేడుకల్లో కనపర్తి చెంచు నారాయణ వెంకట స్వర్ణ కుమారి దంపతులు అభిలాష్ ఝాన్సీ దంపతులు పర్ణికఅదేవిధంగా దొర్నిపాడు రామాలయాల యందు కుమార్, సరోజ దంపతులు సుబ్బయ్య, వైష్ణవి దంపతులు చింతల గురు ప్రసాద్ ,లక్ష్మీ దంపతులు పాల్గొన్నారుకల్యాణ మహోత్సవాణ్ణి.భక్తులసమక్షం లో జరిపించారు. వేద పండితులు ఇంద్రగంటి లక్ష్మీకాంత శర్మ రవితేజ ఆచార్యులు హేమంత్ రాజా ఆచార్యులుశశికాంత్ శర్మలు శ్రీరామనవమి పండుగ విశిష్టత గురించి వారు మాట్లాడు తుశ్రీ రామ నవమి కి చాలా విశిష్ట. ప్రాధాన్యత ఉందన్నారు శ్రీరామ నామం నకుఅనేక అర్థాలు ఉన్నాయన్నారు. రమంతా యోగినో. యాత్ర రామ. యోగిశ్వర్లు. బగవంతుని యందు. అశ్వదనచెందు తారోఅతనే. రాముడు అని అర్థం శ్రీ రాముడు. సూర్య వంశనీకి. చెందిన వాడు కాబట్టి. సూర్య భగవానుని. పూజిస్తే. విశేషా ఫలితాలు భక్తులకు కల్గుతాయి అన్నారు.అనంతరమ్ భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.

# జిల్లాలో "జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్" అమలుకు కట్టుదిట్టమైన చర్యలు

**స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.





స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28న నిర్వహించనున్న "జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్" (వ్యర్థ రహిత సంస్థలు) థీమ్ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ, ప్రభుత్వ కార్యాలయం, పాఠశాల, అంగన్వాడీ కేంద్రం తదితర సంస్థల్లో సమగ్రంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ అమలుపై అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28న "జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్' థీమ్‌తో స్థిరమైన పారిశుద్ధ్య సంస్కృతికి నాంది పలికే ఉద్యమంగా భావించి కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి సంస్థను వ్యర్థ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యర్థాల వర్గీకరణలో 100% అమలు - మూలంలోనే పరిష్కారం. ప్రతి గృహం, ప్రతి సంస్థ స్థాయిలోనే తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను వేరు చేయడం తప్పనిసరి. తడి వ్యర్థాలను కంపోస్ట్ పిట్లలో లేదా చెత్త నుండి సంపద కేంద్రాల ద్వారా ప్రాసెస్ చేసి సేంద్రీయ ఎరువుగా మార్చాలి. పొడి వ్యర్థాలను శాస్త్రీయంగా సేకరించి రీసైక్లింగ్‌కు పంపించి ఆదాయ వనరుగా మలచాలి. ప్రమాదకర వ్యర్థాలను విడిగా సేకరించి సంబంధిత సంస్థలకు అప్పగించాలి. ప్రతి ప్రభుత్వ సంస్థలో మౌలిక సదుపాయాలు తప్పనిసరి. గ్రీన్ (తడి), బ్లూ (పొడి), రెడ్ (ప్రమాదకర) డస్ట్‌బిన్‌లను ప్రతి కార్యాలయం, పాఠశాల, అంగన్వాడీలో ఏర్పాటు చేయాలి. ప్రతి సంస్థలో కంపోస్ట్ పిట్ నిర్మాణాన్ని రేపటి నుంచే ప్రారంభించాలి. వర్షపు నీటి నిల్వ కోసం రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను శాస్త్రీయంగా ఏర్పాటు చేయాలి. ప్లాస్టిక్ రహిత వాతావరణం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలి. ప్రతి సంస్థను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు హరిత రాయబారులు, స్వయం సహాయక సంఘాలు భాగస్వామ్యం కావాలి. పరిశుభ్రత కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలి. నెట్ జీరో లక్ష్యంతో ముందడుగు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలను సోలార్ పవర్ వైపు మళ్లించాలి. విద్యుత్ వినియోగంలో పొదుపు అలవాట్లను ప్రతి ఉద్యోగి పాటించాలి. కంపోస్ట్ ద్వారా తయారైన ఎరువును మొక్కల పెంపకానికి వినియోగించాలి. విద్యార్థుల్లో అవగాహన - భవిష్యత్‌కు పునాది. జీరో వేస్ట్, నెట్ జీరో అంశాలపై పాఠశాలలు, కళాశాలల్లో పోటీలు నిర్వహించాలి. చిన్నప్పటి నుంచే వ్యర్థాల వర్గీకరణపై అవగాహన కల్పించాలి. పర్యవేక్షణ క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు. స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షించాలి. ప్రతి యూనిట్‌లో డస్ట్‌బిన్‌లు, కంపోస్ట్ పిట్లు, ప్లాస్టిక్ ఫ్రీ వాతావరణంపై ఫోటోలు తీసి ఎస్ ఎ ఎస్ ఎ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలి.**ప్రత్యేక సూచనలు** మునిసిపల్, తహశీల్దార్, ఎం పి డి ఓ కార్యాలయాలు తమ సొంత నిధులతో సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. అపార్ట్‌మెంట్ అనుమతుల సమయంలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలు ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించాలి. బి సి వెల్ఫేర్, మహిళా శిశు సంక్షేమ, ఐ టి డి ఏ పరిధిలోని అన్ని సంస్థల్లో జీరో వేస్ట్ విధానాన్ని అమలు చేయాలి. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ సంస్థను "జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్"గా తీర్చిదిద్దడం ద్వారా నంద్యాల జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలబెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# ధర్మం, న్యాయం నిలబెట్టిన శ్రీరాముడు పాలన ఆదర్శం







**కమ్మరచేడు గ్రామంలో ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం**

**వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**

ఆదోని (పల్లె వెలుగు):

ఆలూరు నియోజకవర్గంలోని కమ్మరచేడు గ్రామంలో సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి పాల్గొని శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీరాముని విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆయన మాట్లాడుతూ రాముని పాలన నేటి సమాజానికి ఆదర్శనీయమని కొనియాడారు, ఆదర్శ పాలన ధర్మం, న్యాయం కోసం నిలబడిన శ్రీరాముడి పాలన ఎప్పటికీ ఆదర్శనీయమని సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్య అతిథులు గా ఎమ్మెల్యే విరూపాక్షి, సురేందర్ రెడ్డి దేవాలయంలో సీతారామ లక్ష్మణుల విగ్రహాలకు పండితుల సమక్షంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా భక్తులకు, గ్రామస్తులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మల్లికార్జున రెడ్డి, సర్పంచ్ అనిల్ రెడ్డి, ఎంపీపీ రంగమ్మ,స్థానిక నాయకులు శ్రీధర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, మహీంద్ర రెడ్డి వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లాలో.. " 21 కొత్త మరియు అదనపు కోర్టులు"ఏర్పాటు కళకళ







**న్యాయ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రత్యేక కృషితో..**
**కర్నూలు, నంద్యాల లో జిల్లా జడ్జి క్యాడర్ కోర్టులు.**
**ఆదోని, ఎమ్మిగనూరులో సీనియర్ సివిల్ జడ్జి క్యాడర్ కోర్టులు. శ్రీశైలంలో కొత్త జూనియర్ సివిల్ జడ్జి కం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు.**
**మరో 16 జూనియర్ సివిల్ జడ్జి కం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులు కూడా.**

**పల్లె వెలుగు అమరావతి.**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో కొత్త మరియు అదనపు కోర్టుల ఏర్పాటుకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర పడిన నేపథ్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏకంగా 21 కొత్త మరియు అదనపు కోర్టులు ఏర్పాటు కానున్నాయి. ఉమ్మడి జిల్లాలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడిగా, ప్రస్తుతం నంద్యాల అసెంబ్లీ స్థానం నుండి శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న ఎన్ఎండి ఫరూక్ స్థానిక జిల్లాల్లో కొత్త కోర్టు ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సాదించడం జరిగింది. ఈ నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ సంఖ్యలో కొత్త కోర్టుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ లభించడంతో న్యాయవాద వర్గాల్లో హర్షాతిరేఖాలు వ్యక్తం అవుతున్నాయి. **పెండింగ్ కేసుల పరిష్కారం కోసం** రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో పెండింగ్ కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని , వాటి పరిష్కారం కోసం, సత్వర న్యాయం కోసం కొత్త కోర్టులు మరియు అదనపు కోర్టు లను ఏర్పాటు చేసేందుకు న్యాయశాఖ ప్రత్యేక చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా పెండింగ్ కేసుల సంఖ్య ఆధారంగా 2026-2027 ఆర్థిక సంవత్సరంలో హైకోర్టు రిజిస్టార్( పరిపాలన విభాగం) ప్రతిపాదించిన 96 కొత్త మరియు అదనపు కోర్టులు ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గ సమావేశం ఆమోదముద్ర వేసింది. కొత్త మరియు అదనపు కోర్టు ల్లో విధి నిర్వహణ కోసం 1730 పోస్టులు సృష్టించుటకు కూడా ఆమోద ముద్ర వేయడం జరిగింది. **ఉమ్మడి జిల్లాలో 21 కోర్టుల ఏర్పాటు** ఉమ్మడి కర్నూలు జిల్లా లోని వివిధ నియోజకవర్గాల పరిధిలో 21 కొత్త మరియు అదనపు కోర్టు లు ఏర్పాటు కానున్నాయి. ఇందులో రెండు అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టులు, రెండు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులు,17 జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 12 జిల్లా సెషన్స్ జడ్జి కోర్టులలో భాగంగా ఉమ్మడి జిల్లాలో కర్నూలులో 8వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు, నంద్యాలలో 9వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా మంజూరైన 25 సీనియర్ సివిల్ జడ్జి కోర్టులలో భాగంగా, ఉమ్మడి జిల్లా పరిధిలో ఆదోనిలో ఒకటవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఎమ్మిగనూరులో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయనున్నారు. జూనియర్ సివిల్ జడ్జి కం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుల ఏర్పాటు లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 59 కోర్టుల్లో, ఉమ్మడి కర్నూలు జిల్లా కు 17 కోర్టులు మంజూరు కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇందులో ఆదోనిలో మూడవ అదనపు సివిల్ జడ్జి కం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, ఆళ్లగడ్డలో ఒకటవ, ఆలూరు లో ఒకటవ, ఆత్మకూరులో ఒకటవ, బనగానపల్లెలో ఒకటవ, డోన్ లో రెండవ, కర్నూలులో 5,6,7,8 వ అదనపు కోర్టులు, నందికొట్కూరులో ఒకటవ, నంద్యాలలో 2,3,4 అదనపు సివిల్ జడ్జి కోర్టులు, పత్తికొండలో ఒకటవ, ఎమ్మిగనూరులో ఒకటవ అదనపు సివిల్ జడ్జి కోర్టులు ఏర్పాటు కానున్నాయి. కాగా శ్రీశైలంలో కొత్తగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేస్తున్నారు. పెండింగ్ కేసుల నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు - రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నిర్దేశించిన ప్రకారం ఏ కేసు కూడా ఐదు సంవత్సరాలకు మించి పెండింగ్ లో ఉండరాదు.రాష్ట్రంలో పెండింగ్ కేసుల సంఖ్య 01-01-2019 నాటికి 5,38,020 ఉండగా, ఈ సంఖ్య 01-01-2025 నాటికి 8,93,993 కు చేరింది. కానీ కోర్టుల సంఖ్య మాత్రం ఈ కాలంలో 636 నుండి 660 కి మాత్రమే పెరిగింది.దీంతో పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుతూ వస్తున్నది.ఆర్థిక శాఖ 2026-27 కు గాను 100 కోర్టులు ఏర్పాటు చేయుటకు సమ్మతి తెలిపింది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న జ్యుడీషియల్ జిల్లాలతో పాటు,రాబోయే కొత్త జ్యుడీషియల్ జిల్లాలలో 172 క్రొత్త మరియు అదనపు కోర్టులు ఏర్పాటు చేసేందుకు హైకోర్టు రిజిస్ట్రార్ (పరిపాలన) వారు ప్రతిపాదన పంపించారు. ఇందులో 96 కోర్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉమ్మడి కర్నూలు జిల్లాకు 21 కొత్త కోర్టులు మంజూరు కావడంతో పెండింగ్ కేసుల పరిష్కారంతోపాటు, సత్వర న్యాయ సేవలు సులభతరంగా అందనున్నాయి.రాష్ట్రంలో 96 కోర్టులు, 1730 పోస్టులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రివర్గ సహచరులకు,హై కోర్టుకు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు.

# కన్నుల పండుగగా శ్రీ సీత రామ కళ్యాణం





**ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు న్యూ అమరావతి నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామ దేవస్థానం ఆవరణములో మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ దంపతుల ఆధ్వర్యంలో కన్నుల పండగలా శ్రీరామ కళ్యాణం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ మాట్లాడుతూ న్యూ అమరావతి నగర్ కాలనీలో దాదాపు ఐదు వందల కుటుంబాలు నివాసం ఉంటున్న ఒక్క దేవస్థానము కూడా లేకపోవడంతో పండుగలు శుభకార్యములు జరిగితే గుడికి వెళ్ళాలంటే దాదాపు కిలోమీటరు పైన వెళ్ళవలసి వచ్చేదని, ఇటువంటి సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి దృష్టికి తీసుకువెళ్ళగానే వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులకు పిలిపించుకుని న్యూ అమరావతి నగర్ కాలనీలో దేవస్థానము నిర్మాణానికి అనుకూలమైన స్థలం ఉంటే పరిశీలన కేటాయించాలని ఆదేశాలు ఇచ్చారు.వెంటనే స్పందించిన అప్పటి మున్సిపల్ కమిషనర్ కృష్ణ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మద్దయ్య అమరావతి నగర్ కాలనీలో పర్యటించి గుడికి స్థలాన్ని కేటాయించడం జరిగిందని మధుసూదన శర్మ తెలిపారు.ఈరోజు గుడి నిర్మాణం శరవేగంగా జరుగుతోందని గుడి నిర్మాణానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదములు తెలుపుకుంటున్నామని మధుసూదన శర్మ తెలిపారు.ఈరోజు శ్రీ సీత రామ కళ్యాణము కూడా ఈ గుడి ఆవరణలోనే నిర్వహించడం జరిగిందని మధుసూదన శర్మ తెలియచేసారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారని, కళ్యాణము అనంతరము అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మాజీ కౌన్సిలర్ లలితమ్మ తెలిపారు. వివాహానికి యశోదమ్మ రామాంజనేయులు, పరుశురాముడు,శైలజమ్మ దంపతులు పంచలోహ విగ్రహాలు తయారు చేయించారని వారి కుటుంబానికి శ్రీరామ చంద్రుల వారి అనుగ్రహం ఉండాలని కోరుకుంటున్నామని లలితమ్మ తెలిపారు.ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరగడానికి కృషి చేసిన న్యూ అమరావతి నగర్ యువకులకు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని లలితమ్మ తెలిపారు.

# రామతీర్థంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**మార్చి 27 ( పల్లె వెలుగు)**

విజయనగరం జిల్లాలోని చారిత్రాత్మక ప్రసిద్ధి చెందిన రామతీర్థంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. 'ఉత్తర అయోధ్య'గా పేరుగాంచిన ఈ క్షేత్రంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు యాత్రికులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీరామనవమి సమాజానికి ధర్మం, న్యాయం, సత్యం వంటి విలువలను గుర్తు చేస్తోందన్నారు. కార్యక్రమంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి దంపతులు, ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసులు నాయుడు, పెనుమత్స సూర్యనారాయణ రాజు, సింహాచలం దేవస్థానం ఇఒ జల్లేపల్లి వెంకటరావు, ఎస్పి ఎఆర్.దామోదర్ దంపతులు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, ఝాన్సీలక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా శ్రీరాముని కల్యాణానికి విచ్చేసి పట్టు వస్త్రాలు సమర్పించారు. వారితో పాటు బొత్స సందీప్, బొత్స అనూష ఉన్నారు.వైఎస్ఆర్ కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.



# గాజులపల్లెలో వడపప్పు పానకం పంపిణీ





**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో శ్రీరామ నవమి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మెట్ట యందు రామచంద్రుడు ఆధ్వర్యంలో దీప్తి ఫర్టిలైజర్ నిర్వాహకులు ఆంజనేయులు సహకారంతో పానకం, వడపప్పు పంపిణీ చేశారు.ప్రసాదం తీసుకున్న భక్తులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ మెడికల్ రవి, గ్రామ వైద్యులు కమలాకర్ నాయుడు, మద్దిలేటి స్వామి, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.?

# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బైరమల్ స్ట్రీట్ అమ్మవారి శాల సమీపంలో అయ్యప్ప స్వీట్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామనవమి ఉత్సవాల్లో ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని ప్రసిద్ధ ఆంజనేయస్వామి దేవస్థానంలో జరిగిన వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజలు, తీర్థప్రసాద వితరణలో ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ శ్రీరామచంద్రుని ఆశీస్సులు నంద్యాల ప్రజలందరిపై ఉండాలని, పట్టణం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్ కుమార్, అనుపూర్ ఈశ్వర్ , బింగుమల్లె శ్యామ్ సుందర్ గుప్తా, జాకీర్ మరియు ఆంజనేయ దేవస్థానం చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ , వాకా వరప్రసాద్ యాదవ్ స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గురప్ప స్వామి ఆలయ అభివృద్ధికి రూ.3 కోట్ల నిధులు నేతలకు బీజేపీ నేతల ధన్యవాదాలు

**పోరుమామిళ్ల మార్చి 27 ( పల్లె వెలుగు)**



వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని గురప్ప గారి పల్లిలో వెలసిన శ్రీ మద్దిమాను గురప్ప స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 3 కోట్ల భారీ నిధులు మంజూరు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల మండల బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర, జిల్లా కార్యదర్శి పల్లంశెట్టి పండరి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయం అభివృద్ధి చెందేందుకు కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం అని వారు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ ఇంచార్జి రితేష్ రెడ్డి తదితర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీ మద్దిమాను గురప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ, ఆలయం మరింత అభివృద్ధి చెంది భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందాలని ఆకాంక్షించారు..

## పారిశ్రామిక చరిత్రలో సాటిలేని అధ్యాయం

**ఆర్సీలర్ మెటల్ స్టీల్ ప్లాంట్**

**5475 ఎకరాలలో ఆర్సిలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్.**

**కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు.**




**ఆదోని (పల్లె వెలుగు):**

కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ నందు పత్రిక సమావేశం లో పాల్గొన్న ఏపీ బెస్త సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెస్త రామాంజనేయులు మాట్లాడుతూ. ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ – ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక చరిత్రలో సాటిలేని అధ్యాయం. 2014 విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక పారిశ్రామిక మైలురాయిగా 5475 ఎకరాల్లో ఈ ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఉండబోతోంది. ఈ ప్రాజెక్ట్, రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చబోతోంది.రాష్ట్రమే కాదు దేశ చరిత్రలో కూడా ఎన్నడూ లేని విధంగా దాదాపు 1.5 లక్షల కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్ట్ వస్తోంది. సుమారు 70,000 కోట్ల పెట్టుబడితో ఏడాదికి 8.2 మిలియన్ టన్నుల ఉత్పత్తి తో మొదటి దశ; 17.8 మిలియన్ టన్నులతో పూర్తి స్థాయి సామర్థ్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ హబ్‌లలో ఒకటిగా ఉంటుంది.సుమారు 1,00,000 మందికి ఉపాధి లభించనుంది. ఫ్యాబ్రికేషన్, ఆటోమోటివ్ విడిభాగాలు మరియు నిర్మాణ రంగాలకు సంబంధించి వందలాది ఎంఎస్ఎంఈ లు వృద్ధి చెందుతాయి.ఇది కేవలం ఒక ఫ్యాక్టరీ మాత్రమే కాదు, ఒక సంపూర్ణ పారిశ్రామిక వ్యవస్థ. నక్కపల్లి వద్ద 11,000 కోట్లతో ప్రత్యేక సొంత పోర్ట్ తో (కాప్టివ్ పోర్ట్) మనం ఊహించలేనంత పెద్ద పెట్టుబడి ఇది. ఏపీ గ్లోబల్ స్టీల్ హబ్‌గా మారుతుందని కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గుడిసె అది కృష్ణమ్మ జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు జిల్లా పార్టీ నాయకులతో కలిసి మాట్లాడటం జరిగింది.(వై.నాగేశ్వరరావు యాదవ్, పోతురాజు రవికుమార్, ధరూర్ జేంస్, కైప పద్మాలత రెడ్డి, బోయ సంజీవ లక్ష్మి, రామాంజనేయులు మొదలగు వారు సమావేశంలో మాట్లాడారు.

## నంద్యాలలో అయ్యప్ప స్వీట్స్ మరియు టిఫిన్ షాప్ ఘనంగా ప్రారంభం







**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల పట్టణంలోని బైరమల్ స్ట్రీట్, అమ్మవారి శాల సమీపంలో అయ్యప్ప స్వీట్స్ ప్రొప్రైటర్ రామకృష్ణ నూతనంగా ఏర్పాటు చేసిన "అయ్యప్ప స్వీట్స్ మరియు టిఫిన్ షాప్" శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. ఈ నూతన షాప్ ను టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నాణ్యమైన స్వీట్లు, రుచికరమైన మరియు శుభ్రమైన టిఫిన్లు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రొప్రైటర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ సంస్థ దినదినాభివృద్ధి చెందాలని, ప్రజల ఆదరణ పొందాలని ఆయన ఆకాంక్షించారు. ప్రొప్రైటర్ రామకృష్ణ మాట్లాడుతూ తమ వద్ద నాణ్యతకు పెద్దపీట వేస్తామని, వినియోగదారులకు తక్కువ ధరలోనే నాణ్యమైన స్వీట్లు మరియు టిఫిన్లను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్ కుమార్, అనుపూర్ ఈశ్వర్ , బింగుమల్లె శ్యామ్ సుందర్ గుప్తా, జాకీర్, స్థానిక నాయకులు, వ్యాపార ప్రముఖులు మరియు రామకృష్ణ కుటుంబ సభ్యులు సుబ్రహ్మణ్యం , అయ్యప్ప , సువర్ణమ్మ , రాగ సుధా , మనోజ్ కుమార్ , రామయ్య స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కురుబల ఐక్యమత్యాన్ని చాటుకుందాం

**కురువ కురుబ కార్పొరేషన్ చైర్మన్.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప ఆధ్వర్యంలో వచ్చే నెల 5 తేదీన కులదైవం శ్రీశైలం మల్లికార్జున సన్నిధిలో అఖిలభారత కురువంశ అన్నదాన సత్రంలో కార్యక్రమం జరగనుంది. అందుకుగాను ఈరోజు కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో ఒక కార్యక్రమం నిర్వహించడం జరిగింది చైర్మన్ మాట్లాడుతూ వచ్చేనెల 4 మరియు 5 తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కురువ సంఘం రెన్యువల్ చేయడంతో పాటు కురువ కుల బంధువులకు సంబంధించిన ప్రభుత్వ తరపున మన హక్కుల గురించి చర్చించడం జరుగుతుంది అలాగే కురుబలు అన్ని రంగాల్లో ఎదిగినారు కానీ రాజకీయాల్లో అంతంత మాత్రం గుర్తిస్తున్నారు అందుకుగాను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కురుబలకు మరిన్ని ఎమ్మెల్యేలు కానీ ఎంపీలు కాని కేటాయించాలని ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని చర్చించడం జరుగుతుంది అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ వెల్ఫేర్ మినిస్టర్ ఎస్ సవితమ్మ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మరియు హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు పార్థసారథి హాజరు కావడం జరుగుతుంది అందుకే ఆంధ్రప్రదేశ్లో ఉన్న అన్ని జిల్లాల కురుబ నాయకులను పిలవాలని ఒక దృఢ సంకల్పంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప నిర్ణయించుకున్నారు అందులో భాగంగా ఈరోజు కర్నూలు జిల్లాకు రావడం జరిగింది ఇక్కడ కుల పెద్దలతో చర్చించి వచ్చే నెల 5తేదీన కుల బాంధవులు అందరూ



రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి హాజరైన కుల బంధువులు యువకులు మురళి శ్రీనివాసులు మల్లికార్జున సిజి శివయ్య బండారు శ్రీనివాస రామచంద్ర మహేంద్ర శివ నారాయణ ఆర్టీసీ నారాయణ కె రామలింగ మరియు తదితరులుపాల్గొన్నారు.

## వైభవంగా జరిగిన చల్లగిరిగెల రామస్వామి కళ్యాణ మహోత్సవం



**పోరుమామిళ్ల మార్చి 27 (పల్లె వెలుగు)**

వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం చల్లగిరిగెల గ్రామంలో వెలసిన శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బద్వేలు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి. కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న. రోడ్ కార్పొరేషన్ డైరెక్టర్ రంతు. స్వామివారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికి, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చల్లగిరిగెల గ్రామంలో ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత ఈ దేవాలయం వేల సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగినదని, కలియుగ ఆరంభంలో పాండవుల మనవడు జనమేజయ మహారాజు ప్రతిష్ఠించిన పవిత్ర క్షేత్రమని తెలిపారు. ఈ ఆలయానికి దక్షిణ ముఖద్వారం ఉండటం ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామ్ కో సిమెంట్ ఆధ్వర్యంలో తాగునీరు పంపిణీ



శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాడవాడలో ఏర్పాటు చేసిన కళ్యాణ మండపాల వద్ద రామ్ కో సిమెంట్ ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్ కో సిమెంట్ డీలర్ తల్లాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 21 సంవత్సరాల నుండి రామ్ కో సిమెంట్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు మంచినీటి ఇబ్బంది లేకుండా జిల్లాలోని అన్ని కళ్యాణ మండపాల వద్ద పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.రామ్ కో సిమెంట్ తాగునీటి పంపిణీ పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంకో సిమెంట్ సెల్స్ ఆఫీసర్ సురేష్ , సెల్స్ ట్రైనీ సంజయ్, టెక్నికల్ ఇంజనీర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎండల నుంచి ఉపశమనానికి పకడ్బందీ చర్యలు: -కమిషనర్ పి.విశ్వనాథ్

**రూ.56.65 లక్షలతో ప్రత్యేక కార్యాచరణ అమలు**

**8 చోట్ల షేడ్ నెట్‌లు, 9 చోట్ల చలివేంద్రాలు**

**అదనంగా నీటి ట్యాంకర్లు, బోర్ల మరమ్మతులు వేగవంతం**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరంలో వేసవి తాపం నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. తాగునీరు, నీడ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా రూ.56.65 లక్షలతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి సూచనల మేరకు నగరంలోని రాజ్ విహార్, కలెక్టరేట్, కొండారెడ్డి బురుజు, మున్సిపల్ కార్యాలయం, సి.క్యాంపు, కిడ్స్ వరల్డ్, చెక్‌పోస్ట్, బుధవారపేట వంటి ప్రధాన




ప్రాంతాల్లో రూ.6.70 లక్షల వ్యయంతో 9 చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రాజ్‌విహార్, కలెక్టరేట్, ఫ్రైడ్ ప్లాజా, సి.క్యాంపు, బళ్లారి చౌరస్తా, ఐదు రహదారుల కూడలి తదితర ప్రాంతాల్లో రూ.9.95 లక్షలతో 8 చోట్ల షేడ్ నెట్‌లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూ.10 లక్షలతో అదనపు ట్యాంకర్లను అద్దెకు తీసుకుని సరఫరా పెంచినట్లు తెలిపారు. రూ.20 లక్షలతో పాడైన బోర్ల మరమ్మతులు చేపట్టడంతో పాటు శివారు ప్రాంతాల్లో కొత్త బోర్లు ఏర్పాటు



చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే కెసి కెనాల్, కర్నూలు బ్రాంచ్ కెనాల్ పరిసరాల్లో జంగిల్ క్లియరెన్స్, కట్టల వేసే పనులకు మరో రూ.20 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. వేసవి కాలంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అధికారులు క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిపోతున్న సహనం.. పెరుగుతున్న ఆవేశం

చిన్న విషయాలకు పెద్ద గొడవలు. డిజిటల్ జీవనశైలి ప్రభావం స్పష్టంగా. కోప నియంత్రణకు నిపుణుల సూచనలు. సమాజంలో సహనం తగ్గిపోతూ, ఆవేశం పెరుగుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. చిన్న విషయాలకు పెద్ద గొడవలు, క్షణిక కోపంతో జరిగే దారుణాలు తరచూ వెలుగులోకి వస్తున్నాయి. కుటుంబాల్లోనే తీవ్రమైన ఘర్షణలు చోటుచేసుకోవడం, క్షణిక ఆవేశంతో అపరాధాలకు పాల్పడటం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. నిపుణుల ప్రకారం, ఆధునిక జీవనశైలి ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా మారింది. ఒక క్లిక్‌తో ఆహారం, ఒక టచ్‌తో సమాచారం, ఒక స్క్రోల్‌తో వినోదం అందుబాటులోకి రావడంతో మనిషి వెంటనే ఫలితాలను ఆశించే అలవాటు పెరిగింది. ఏ చిన్న ఆలస్యమైనా అసహనానికి దారితీస్తోంది. ఓపిక అనేది అవసరం లేని ఆలస్యమనే భావన బలపడుతోంది. కార్యాలయ ఒత్తిడి, ఆర్థిక సమస్యలు, కుటుంబ బాధ్యతలు, భవిష్యత్తుపై అనిశ్చితి, ఫోన్ నోటిఫికేషన్లుఈ అన్ని అంశాలు కలిపి మనసును ఎప్పుడూ ఒత్తిడిలో ఉంచుతున్నాయి. ఫలితంగా చిన్న విషయాలకే పెద్ద కోపం బయటపడుతోంది.



# ఎమ్మిగనూరు వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలను ఆప్కోలో విలీనం చేయొద్దు-బుట్టా రేణుక





**చేనేతల అస్తిత్వాన్ని దెబ్బతీయొద్దు, స్వావలంబనను కాపాడాలి**

**మాచాని సోమప్ప దూరదృష్టితో ఏర్పడిన సొసైటీలను బలోపేతం చేయాలి, విలీనం కాదు. అప్పుల్లో ఉన్న ఆప్కోలో విలీనం చేస్తే చేనేత కుటుంబాలకు తీవ్ర నష్టం.**

**మార్కెటింగ్ పేరుతో సొసైటీల విలీనం అనవసరం, చేనేతల ఉనికికి ముప్పు.**

ఎమ్మిగనూరు, పల్లె వెలుగు మార్చి 27

ఎమ్మిగనూరు వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలను ఆంధ్రప్రదేశ్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (ఆప్కో)లో విలీనం చేసే ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత అంటే ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు అంటే చేనేత అనే స్థాయిలో ఈ ప్రాంతానికి గుర్తింపు తీసుకువచ్చిన పద్మశ్రీ డాక్టర్ మాచాని సోమప్ప దూరదృష్టి, కృషి ఫలితంగా ఏర్పడిన వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలు వేలాది చేనేత కుటుంబాలకు జీవనాధారంగా నిలిచాయని ఆమె పేర్కొన్నారు. అలాంటి సొసైటీలను ఆప్కోలో విలీనం చేయడం ద్వారా చేనేతల అస్తిత్వం, స్వావలంబన, ఆస్తులు మరియు ఉపాధి ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. చేనేతలకు సహాయం చేయాలనుకుంటే ప్రభుత్వం ముందుకు రావాలని, అయితే సహాయం పేరుతో వారి ఆస్తులను, ఉపాధిని, స్వతంత్రతను దెబ్బతీసే ఎటువంటి చర్యలను కూడా సహించబోమని స్పష్టం చేశారు. ఎమ్మిగనూరు వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలు ప్రస్తుతం సజావుగా కొనసాగుతున్నాయని, ఎక్కడా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు లేవని తెలిపారు. అలాంటి పరిస్థితిలో అప్పుల్లో ఉన్న ఆప్కోలో విలీనం చేయడం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఎమ్మిగనూరు సొసైటీలకు అప్పులు లేకపోయినా, అప్పుల్లో ఉన్న ఆప్కోలో విలీనం చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రశ్నించారు. సొసైటీలలో లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్థిక సహాయం, ముడిసరుకు సబ్సిడీలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ మద్దతు అందించడం ద్వారా సొసైటీలను బలోపేతం చేయాలని కోరారు. ఆప్కో ప్రధానంగా మార్కెటింగ్ సంస్థగా పనిచేస్తుందని, సొసైటీల నుండి చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి మార్కెటింగ్ చేయవచ్చని చెప్పారు. కానీ మార్కెటింగ్ పేరుతో సొసైటీలను విలీనం చేయడం అనేది పూర్తిగా అనవసరమని, ఇది చేనేతల అస్తిత్వాన్ని దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు. ఎమ్మిగనూరులో తయారయ్యే చేనేత చీరలు గద్వాల్ బ్రాండ్ పేరుతో చాలా కాలంగా మార్కెట్ అవుతున్నాయని, అయినప్పటికీ వాటి వెనుక ఉన్న శ్రమ ఎమ్మిగనూరు చేనేతలదేనని తెలిపారు. అదేవిధంగా ఎమ్మిగనూరు చేనేత బెడ్‌షీట్లు, టవల్స్ దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాయని, భారతదేశంతో పాటు విదేశాలకు కూడా ఎగుమతులు జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఇలాంటి బలమైన వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో విలీనం ద్వారా బలహీనపరచడం తగదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల పూర్తిగా నష్టపోయేది చేనేత కుటుంబాలేనని, వారి జీవనాధారం ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడా సొసైటీలు ఆప్కోలో విలీనానికి సిద్ధంగా లేనప్పటికీ, ఎమ్మిగనూరులో మాత్రమే ఈ ప్రయత్నాలు జరగడం బాధాకరమని తెలిపారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళు ్న్నారని ఆరోపించారు. ఎమ్మిగనూరు చేనేతలందరికీ ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామని, రాజకీయాలను పక్కనపెట్టి తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి అందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇది రాజకీయ అంశం కాదని, చేనేత కుటుంబాల భవిష్యత్తు, జీవనాధారానికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. మాచాని సోమప్ప గారు చేనేతలకు అందించిన కో-ఆపరేటివ్ వ్యవస్థ, ఆస్తులు, పరిశ్రమలు అమూల్యమైన వారసత్వమని, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆప్కోలో విలీనం ద్వారా ఈ వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. అవసరమైతే చేనేతలందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఈ విలీనాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఎమ్మిగనూరు చేనేతల అస్తిత్వాన్ని దెబ్బతీసే ఏ నిర్ణయాన్నైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరియు సంబంధిత శాఖ మంత్రి గారిని ఉద్దేశించి, ఎమ్మిగనూరు వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలను ఆప్కోలో విలీనం చేసే నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేనేతల అభివృద్ధి కోరుకుంటే సొసైటీలను బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని, విలీన చర్యలను పూర్తిగా విరమించుకోవాలని బుట్టా రేణుక స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కామార్తి నాగేషప్ప, జిల్లా చేనేత అధ్యక్షుడు ఎం.కే. శివప్రసాద్, నియోజకవర్గ చేనేత అధ్యక్షుడు మీసాలబండ నీలకంఠ, 3వ వార్డు అధ్యక్షుడు చేనేత మల్లి, అలాగే చేనేత సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్యాపిలిలో హోరాహోరీగా బండలాగుడు పోటీలు:



పల్లె వెలుగు -ప్యాపిలి

ప్యాపిలి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రాంతీయ స్థాయి బండలాగుడు (ఎద్దుల లాగుడు) పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా ముగిశాయి. క్రీడాకారులు తమ వృషభ రాజములతో తలపడి, పౌరుషాన్ని చాటుతూ బహుమతులను కైవసం చేసుకున్నారు. ఈ పోటీలను చూడటానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పోటీల అనంతరం విజేతలకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, దాతలు బహుమతులను ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి ఎస్.వి.టి టమోటా మార్కెట్ సౌజన్యంతో గోవిందవాడ (గుంతకల్ మండలం) జట్టు కైవసం చేసుకుంది. ద్వితీయ బహుమతి చల్లా నాగరాజు సహకారంతో వెంకన్న పల్లె (గుత్తి మండలం) గెలుచుకుంది. తృతీయ బహుమతి బోరెడ్డి పుల్లారెడ్డి మరియు గడ్డం భువనేశ్వర్ రెడ్డిల తరపున తుగ్గలి గ్రామం తుగ్గలి మండలం విజేతగా నిలిచింది. నాల్గవ బహుమతి అనుమరాజు బ్రదర్స్ సౌజన్యంతో గోవిందవాడ గ్రామం గెలుచుకుంది. ఐదవ బహుమతి ఖాజా పీర్ అందజేయగా, పులికొండ గ్రామం విజయం సాధించింది. ఆరవ బహుమతి నులక పెద్దరాజు సహకారంతో పులికొండ గ్రామం కైవసం చేసుకుంది. ఏడవ బహుమతి రామ్మోహన్ యాదవ్ అందజేయగా, ప్యాపిలి మండలం పి.ఆర్ పల్లి గ్రామం విజేతగా నిలిచింది. ఎనిమిదవ బహుమతి సరాఫ్ మధుసూదన్ సహకారంతో ప్యాపిలి గ్రామం గెలుచుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ఆదరించడం, రైతు సోదరులను ప్రోత్సహించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. క్రీడాకారులను ఆర్థికంగా ప్రోత్సహించిన దాతలను గ్రామస్తులు మరియు నిర్వాహక కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి పోటీలు యువతలో క్రీడా స్ఫూర్తిని నింపుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. గెలుపొందిన జట్లకు నిర్వాహకులు అభినందనలు తెలియజేసారు.?

# తిమ్మాపూర్‌లో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**కందుకూరులో భక్తి పరవశం**

**లోక కళ్యాణం కోసం దివ్య క్రతువు**

**కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి**



కందుకూరు, మార్చి 27 పల్లె వెలుగు

శ్రీరామనవమి సందర్భంగా కందుకూరు మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి పరవశంలో పాల్గొన్నారు. గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వస్థలంలో జరిగిన ఈ మహోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందం, సంతృప్తి కలిగించిందని తెలిపారు. భక్తులతో కలిసి దేవుని ఆశీస్సులు పొందారు. శ్రీ సీతారాముల కళ్యాణం లోక కళ్యాణం కోసం నిర్వహించే పవిత్ర క్రతువుగా భావిస్తారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలు, వేద మంత్రోచ్చారణలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ఎంతో వైభవంగా, కన్నుల పండువగా సాగింది. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు ఈ మహోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. భక్తి, సంస్కృతి కలయికగా ఈ కార్యక్రమం నిలిచింది.వేడుకల సందర్భంగా రామాయణ శ్లోకాలతో కార్యక్రమం ప్రారంభమైంది. భక్తులు రాముని నామస్మరణతో ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థనలు చేశారు. సమాజంలో ఐక్యత, ధర్మం పెరగాలని ఆకాంక్షించారు. ఈ మహోత్సవం విజయవంతంగా ముగియడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# జూన్ 2 నుంచి తీన్మార్ మల్లన్న పాదయాత్ర



మార్చి 27 పల్లె వెలుగు

బీసీ రాజకీయ సాధికారతే లక్ష్యం. తెలంగాణ ఆవిర్భావ దినాన ప్రారంభం. బీసీలకు రాజకీయ అధికారం కోసం యాత్ర?. గ్రామగ్రామాన పర్యటనతో మద్దతు సమీకరణం. తెలంగాణ రాజకీయాల్లో కీలక స్థానాన్ని సంపాదించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన నిర్ణయం తీసుకున్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ యాత్రను ఆయన నేతృత్వంలోని 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ పాదయాత్ర ప్రధానంగా బీసీలకు, వెనుకబడిన తరగతులకు రాజకీయ అధికారం కల్పించాలనే లక్ష్యంతో సాగనుంది. కేవలం నిరసన కార్యక్రమంగా కాకుండా, సామాజిక న్యాయం సాధించేందుకు ఉద్యమాత్మకంగా ఈ యాత్రను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర రాజకీయాల్లో బీసీల ప్రాధాన్యత పెరగాలనే అజెండాతో ముందుకు సాగనున్నట్లు తెలిపారు. గ్రామగ్రామాన పర్యటిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశంగా ఉంది. ముఖ్యంగా బీసీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి రాజకీయ ప్రతినిధిత్వ లోపాలను వెలుగులోకి తీసుకురావాలని యాత్ర ద్వారా లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజల మద్దతును కూడగట్టే ప్రయత్నం కూడా ఈ కార్యక్రమంలో భాగంగా ఉండనుంది. జూన్ 2న ప్రారంభమయ్యే ఈ సుదీర్ఘ పాదయాత్రకు సంబంధించి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధమయ్యాయి. యాత్ర రూట్ మ్యాప్, దశల వారీ ప్రయాణ వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఎమ్మిగనూరు చేనేతలందరికీ ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామని, రాజకీయాలను పక్కనపెట్టి తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి అందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇది రాజకీయ అంశం కాదని, చేనేత కుటుంబాల భవిష్యత్తు, జీవనాధారానికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. మాచాని సోమప్ప గారు చేనేతలకు అందించిన కో-ఆపరేటివ్ వ్యవస్థ, ఆస్తులు, పరిశ్రమలు అమూల్యమైన వారసత్వమని, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆప్కోలో విలీనం ద్వారా ఈ వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. అవసరమైతే చేనేతలందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఈ విలీనాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఎమ్మిగనూరు చేనేతల అస్తిత్వాన్ని దెబ్బతీసే ఏ నిర్ణయాన్నైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరియు సంబంధిత శాఖ మంత్రి గారిని ఉద్దేశించి, ఎమ్మిగనూరు వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలను ఆప్కోలో విలీనం చేసే నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేనేతల అభివృద్ధి కోరుకుంటే సొసైటీలను బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని, విలీన చర్యలను పూర్తిగా విరమించుకోవాలని బుట్టా రేణుక స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో యాత్రకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ యాత్ర తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. బీసీ రాజకీయ సాధికారత అంశం ప్రధాన చర్చగా మారే అవకాశముంది. ఈ నేపథ్యంలో తీన్మార్ మల్లన్న పాదయాత్రకు ఎంతమేర ప్రజాదరణ లభిస్తుందో చూడాల్సి ఉంది. మొత్తంగా ఈ పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది పలికే అవకాశం ఉందని భావిస్తున్నారు. బీసీ వర్గాల రాజకీయ హక్కుల కోసం ఈ యాత్ర కీలక మలుపుగా మారవచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం





-వాడవాడలో కళ్యాణ నిర్వహించిన భక్తులు

-శ్రీరామనామ స్మరణతో మారుమోగిన సూర్యాపేట

మార్చి 27 పల్లె వెలుగు

శ్రీరామ నవమి ఉత్సవాలు కన్నుల పండుగ అంగరంగ వైభవంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేదాంత బజన మందిరంలో 74వ వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా శుక్రవారాం స్వామి అమ్మవార్లను ప్రత్యేక మండపంపై పట్టు వస్త్రాలతో అలంకరించి వేదమంత్రాలు నడుమ వేద బ్రాహ్మణులు కళ్యాణ తంతు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ నినాదాలతో హోరు ఎత్తించారు. కళ్యాణం అనంతరం భక్తులు పెద్ద ఎత్తున స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ మొరి శెట్టి నివేదిత లక్ష్మాది, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్ రావు, ఆలయ ప్రధాన అర్చకులు ధరూరీ సింగారాచార్యులు, సహాయ అర్చకులు రాఘవాచార్యులతో పాటు ఆయా అవార్డుల కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.శ్రీ కార్యసిద్ధి సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 24 వ వార్డులోని శ్రీ కార్యసిద్ధి సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించి కళ్యాణాన్ని నిర్వహించారు. అంతకుముందు వార్డులో ఊరేగింపుగా ఉత్సవ విగ్రహాలను తీసుకొచారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్, ఆలయ కమిటీ అధ్యక్షులు పుల్లయ్య, ఉపాధ్యక్షులు ఎలుగూరి అంజయ్య, కార్యదర్శి పరమేష్, మాజీ కౌన్సిలర్ ఆకుల లవకుశ, ఎలుగురి ఆశాలు, సాధనాల ఉపేందర్ బండారు లక్ష్మయ్య రఘు ఎలుగురి వెంకన్న, పట్టేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు. నల్లాలబాయి చౌరస్తాలో: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి చౌరస్తాలో మార్గదర్శి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు సరిగంటి శ్రీనివాస్ ఇంటి నుంచి సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేక మండపంపై ఉంచి విశేషంగా కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు నేరెళ్ల మధు గౌడ్, కొండ రాజేష్, సలిగంటి నాగయ్య, గుణగంటి మధు, కంచగట్ల జానయ్య, పర్వతం ఉపేంద్ర చారి, తాటి రాంబాబు, కారింగుల, వేణు గౌడ్, ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. రాయినిగూడెంలో కన్నుల పండుగ శ్రీరామనవమి ఉత్సవాలు : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 11 వ వార్డు రాయని గూడెం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ్ ఉత్సవాన్ని కన్నుల పండుగ అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఎలుగురి ఇందిర వీరయ్య గౌడ్ స్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాల సైదులు, గుర్రం వెంకట్ రెడ్డి, మేకనబోయిన శేఖర్, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, బిక్షం రెడ్డి, వీర్ల వెంకన్న, ఉప్పల రామ్ రెడ్డి, రేపాల దేవేందర్ రెడ్డి, ముత్యాల పిచ్చయ్య, చిత్తలూరి కృష్ణ, యాలగబోయిన మధు, మందేటి రామ్ రెడ్డి, పాపిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొనతం రవి తదితరులు ఉన్నారు. స్నేహ నగర్ లో భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 14 వ వార్డు స్నేహ నగర్ లో శ్రీరామనవమి ఉత్సవాలను కన్నుల పండుగ ఘనంగా నిర్వహించారు. స్నేహ నగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి కళ్యాణ తంతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాలి సాయి కిరణ్ నాయుడు, గాలి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు పుప్పాల వీరన్న, దామెర్ల లాలయ్య, తలిశెట్టి రవి, చిరగని యాకయ్య, గౌసిద్దీన్, మందడి శ్రీకాంత్ రెడ్డి, పర్వతం వీరాచారి, గండు వీరబాబు, ఇరుగు యాదగిరి, కూరపాటి ప్రవీణ్ కుమార్, లకపాక ప్రవీణ్, రాగిరి మల్లేష్ తదితరులు ఉన్నారు. బాలాజీ నగర్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 31 వ వార్డు బాలాజీనగర్ లో శ్రీరామనవమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, పిల్లల భవాణి రమేష్ నాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు నామాల గురుమూర్తి, చేకూరి శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, విజయ్ కుమార్, ఉపేంద్ర, విజయ్, శివకుమార్ తదితరులు ఉన్నారు. (విజయ ఆంజనేయ స్వామి దేవాలయంలో అలరించిన ఉత్సవాలు : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్ విజయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ మండపాన్ని ఏర్పాటు చేసి శ్రీ సీతారామూల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించగా వేలాదిమంది భక్తులు పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ జహీర్, 16వ వార్డు కౌన్సిలర్ కుంభం రాజేందర్, ఆలయ అర్చకులు మరింగంటి వరదాచార్యులు, రఘువరచార్యులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేల్లి దశరథ, కీసర అంజన్ రెడ్డి, వనమ సుభాష్, కృష్ణవేణి, ఆజిత తదితరులు పాల్గొన్నారు. 44 వ వార్డు విద్యానగర్లో : శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 44 వ వార్డు విద్యానగర్ బేబీ స్కూల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, ప్రముఖ వైద్యులు కౌన్సిలర్ డాక్టర్ వుర రామ్మూర్తి యాదవ్, కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రముఖులు పెద్ద రెడ్డి రాజా, సవరాల సత్యనారాయణ, చిలుమల శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, నవీన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. 13వ వార్డులో అంబరాన్నంటిన శ్రీరామనవమి సంబరాలు : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 13వ వార్డులోని శ్రీ సంజీవని ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలను కన్నుల పండుగ ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల నడుమ స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భూక్య కౌసల్య, భుక్య మహేష్ నాయక్, ఉత్సవ కమిటీ సభ్యులు ఆంగోతు రవి, శిరసన గుండ్ల శ్రీను, భూక్య రమేష్, జాటోత్ సైదా, పాలపాక సతీష్, ఆలయ ప్రధాన అర్చకులు కేశవులు, విజయ్, గుగులోతు నాగు, తోడుసు సైదులు, బానోతు రవి, జాటోతు రమేష్, గుగులోతు ఉపేందర్, శ్రీను, దాతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామగిరి క్షేత్రంలో వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



మార్చి 27 పల్లె వెలుగు

శ్రీరామనవమి సందర్భంగా నల్లగొండ జిల్లా రామగిరి గిరిశిఖరాలపై కొలువుదీరిన కోదండ రాముని కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నల్లగొండ పట్టణం మొత్తం భక్తి పారవశ్యంతో కళకళలాడింది. ఈ మహోత్సవానికి మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారామచంద్ర స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఆనందం కలిగించిందని తెలిపారు. రామగిరి క్షేత్రం ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ప్రాంతంగా గుర్తింపు పొందింది. శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే కళ్యాణ మహోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. వేదమంత్రాల మధ్య జరిగిన ఈ వేడుక భక్తులను ఆకట్టుకుంది భక్తులు రాముని నామస్మరణతో కార్యక్రమంలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ మహోత్సవం క్షేత్రానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చింది. గిరిశిఖరాల మధ్య ఈ వేడుక మరింత విశిష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని మంత్రి ప్రార్థించారు. ప్రతి ఇంటిలో ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరారు. సీతమ్మ తల్లి దీవెనలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. శ్రీరాముని ఆశీస్సులతో సమాజంలో ధర్మం, ఐక్యత పెరగాలని ఆయన పేర్కొన్నారు. ఈ పర్వదినం అందరికీ మంగళకరంగా ఉండాలని కోరుతూ భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

# గచ్చిబౌలి లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



మార్చి 27 పల్లె వెలుగు

శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి పరిధిలోని సాయి ఐశ్వర్య కాలనీ,ఎన్టీఆర్ నగర్,నవోదయ కాలనీ,మంజీర డైమండ్ హిట్స్,నల్లగండ్ల హుడా కాలనీ,నేతాజీ నగర్, నల్లగండ్లలో గల అపర్ణ సైబర్ జోన్, అపర్ణ సరోవర్ ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు శాలువ తో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ శ్రీరాముడి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం అవతరించిన మహావిష్ణువు అవతారమే శ్రీరాముడు అని తెలిపారు. శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. రాముడు చూపించిన ధర్మమార్గం మనల్ని సన్మార్గంలో నడిపిస్తూ కుటుంబం, సమాజం, దేశం పట్ల మన బాధ్యతలను గుర్తు చేసే మహోత్సవమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆలయాలు విద్యుత్ దీపాలు, పుష్పాలతో అలంకరించబడి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భజనలు, హారతులతో భక్తి ఉత్సాహం వెల్లివిరిసింది. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, ప్రసాదాలు తదితర ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో సాయి ఐశ్వర్య కాలనీ, ఎన్టీఆర్ నగర్, నవోదయ కాలనీ, మంజీర డైమండ్ హిట్స్, నల్లగండ్ల హుడా కాలనీ, నేతాజీ నగర్, అపర్ణ సైబర్ జోన్, అపర్ణ సరోవర్ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు, భక్తులు, పిల్లలు, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీలో బంగారు బాబు బంగారాన్ని సీజ్ చేసినఅధికారులు

మార్చి 27 పల్లె వెలుగు



శేరిలింగంపల్లి హోప్ ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ హాకీ సమాఖ్య అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్‌ను ఢిల్లీ ఇన్ కమ్ టాక్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. న్యూఢిల్లీలో జరుగుతున్న హాకీ ఇండియా అవార్డుల ప్రధానోత్సవానికి బయలుదేరిన కొండ విజయ్ కుమార్‌ను హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో గురువారం సాయంత్రం స్థానిక ఐటీ అధికారులు అడ్డుకున్నారు. బంగారు బాబుగా గుర్తింపు పొందిన కొండా విజయ్ ఎక్కడికి వెళ్ళినా భారీగా బంగారం ధరించే ప్రయాణం చేస్తుంటారు. ఇది గమనించిన వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విజయ్ అని అడ్డగించి పాన్ కార్డు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఢిల్లీ వెళ్లేందుకు అనుమతించారు. కొండ విజయ్ కుమార్ న్యూఢిల్లీ ఎయిర్ పోర్టులో దిగగానే అక్కడి ఢిల్లీ ఇన్కమ్ టాక్స్ అధికారులు నలుగురు అతన్ని అదుపులోకి తీసుకొని ఎయిర్ పోర్టులో ఉన్న ప్రత్యేక గదిలో విచారణ ప్రారంభించారు. పాన్ కార్డు ఆధారంగా జరిగిన లావాదేవీలపై ప్రధానంగా దృష్టి పెట్టారు. ఆ కోణంలోని గోల్డ్ మెన్ కొండ విజయ్ కుమార్‌ను ప్రశ్నించారు. తన ఒంటిపై ఉన్న బంగారం మొత్తాన్ని సీజ్ చేయడంతో పాటు వారి పేరుతో ఉన్న స్థిర, చర ఆస్తుల వివరాలను సేకరించే పనిలో పడ్డారు. విచారణ పూర్తి చేసిన అధికారులు అవార్డుల ప్రధానోత్సవానికి వెళ్లడానికి అనుమతి ఇచ్చారు. అవార్డుల ఫంక్షన్ పూర్తయిన తర్వాత మళ్లీ విచారణకు హాజరు కావాల్సిందిగా సూచించినట్లు సమాచారం. గోల్డ్ కొనుగోలు చేసినట్లు సరైన పత్రాలు చూపిస్తే సీజ్ చేసిన బంగారాన్ని తిరిగి ఇచ్చే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం జరిగే విచారణ పైన తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇప్పటివరకు జరిగిన ఆర్థిక లావాదేవీలు ఆస్తుల కొనుగోళ్లపై పూర్తి ఆధారాలతో కొండ విజయ్ కుమార్ ను విచారించినట్లు సమాచారం. ఆర్థిక లావాదేవీలపై సరైన పత్రాలు అందజేసే దానిపైనే విజయ్ విడుదల ఆధారపడి ఉన్నట్లు బోగట్టా. ఏది ఏమైనా ఇన్కమ్ టాక్స్ చెల్లింపుల పైనే వ్యవహారం ఆధారపడి ఉందన్నది స్పష్టం అవుతుంది. కొండ విజయ్ కుమార్ ఇన్కమ్ టాక్స్ అధికారులు విచారణ సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆందోళనకు గురయ్యారు.విచారణ పూర్తి చేసిన అధికారులు అవార్డుల ప్రధానోత్సవానికి వెళ్లడానికి అనుమతి ఇచ్చారు. అవార్డుల ఫంక్షన్ పూర్తయిన తర్వాత మళ్లీ విచారణకు హాజరు కావాల్సిందిగా సూచించినట్లు సమాచారం. గోల్డ్ కొనుగోలు చేసినట్లు సరైన పత్రాలు చూపిస్తే సీజ్ చేసిన బంగారాన్ని తిరిగి ఇచ్చే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం జరిగే విచారణ పైన తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇప్పటివరకు జరిగిన ఆర్థిక లావాదేవీలు ఆస్తుల కొనుగోళ్లపై పూర్తి ఆధారాలతో కొండ విజయ్ కుమార్ ను విచారించినట్లు సమాచారం. ఆర్థిక లావాదేవీలపై సరైన పత్రాలు అందజేసే దానిపైనే విజయ్ విడుదల ఆధారపడి ఉన్నట్లు బోగట్టా. ఏది ఏమైనా ఇన్కమ్ టాక్స్ చెల్లింపుల పైనే వ్యవహారం ఆధారపడి ఉందన్నది స్పష్టం అవుతుంది. కొండ విజయ్ కుమార్ ఇన్కమ్ టాక్స్ అధికారులు విచారణ సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆందోళనకు గురయ్యారు.

## వెల్దండలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం





**వెల్దండ మార్చి 27 పల్లె వెలుగు దినపత్రిక :**

వెల్దండ మండలంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వెల్దండలో బుధవార్ పేట ఆంజనేయస్వామి, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలతో పాటు చొక్కన్నపల్లి, బొల్లంపల్లి, బండోనిపల్లి, రాచూర్, చెదురుపల్లి, కుప్పగండ్ల, పెద్దాపూర్, బర్కత్ పల్లి, చెర్కూర్, అజిలాపూర్, అంకమోనికుంట గ్రామాలలో సీతారాముల కళ్యాణం భక్తిశ్రద్ధలతో, మంగళ వాయిద్యాలతో, పురోహితుల వేదమంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాధవి దంపతులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిలు వివిధ గ్రామాల్లో సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాల్గొని శ్రీ సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొల్లంపల్లి గ్రామంలో కొర్ర శివ నాయక్ భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ గావించారు. ఆయా గ్రామాల్లో నిర్వాహకులు భక్తులకు అన్నదానం గావించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, సత్తూరి ప్రసాద్ గౌడ్, శారద, శ్రీను, ధన్సింగ్ నాయక్, కేశమల్ల అనూష కృష్ణ, మెల్కేడి నవ్య రాజు, బచ్చలకూర శ్రీనివాసులు, సిద్ధ గొని రమేష్ గౌడ్ మరియు బొల్లంపల్లి ఉపసర్పంచ్ రామకృష్ణ దంపతులు, ఆలంపల్లి కృష్ణ అనిత దంపతులు, ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్వలలో కన్నుల పండుగలా సీతా రాముల కళ్యాణ మహోత్సవం





**కేసముద్రం, మార్చి 27 పల్లె వెలుగు**

కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో కన్నుల పండుగలా నిర్వహించారు. అంతకుముందు సీతా రామ, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలను గ్రామంలో ఊరేగింపుగా తీసుకువచ్చారు. గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య దంపతులు, కొండ్రెడ్డి యాకూబ్ రెడ్డి దంపతులు, వార్డు సభ్యులు లింగాల పిచ్చయ్య, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాందాటి వెంకట్ రెడ్డి, ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ముప్ప రవి, బొగ్గుల చంద్రం, పెరటి వెంకట్రాం నర్సయ్య, సామల దిలీప్, మూల పెద్ద వెంకట్ రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**పల్లెవెలుగు ప్రతినిధి:**



జోగిపేట్ లో సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రోఛ్చరణలతో ఈ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే చంటి కాంతి కిరణ్ 13వ వార్డ్ కౌన్సిలర్ పట్లూరి శివశంకర్ ఆకుల శంకర్ మనీ సీతారాముల ఉత్సవ విగ్రహాల వద్ద ముత్యాలు వేసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా 13వ వార్డ్ కౌన్సిలర్ పట్లూరి శివశంకర్ మాట్లాడుతూ. శ్రీరామనవమి పర్వదినం భారతీయ సంస్కతికి ప్రతీక అని, ధర్మం, న్యాయం, సత్యానికి శ్రీరాముడు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజలు శ్రీరాముడి ఆచారాలను అనుసరించి సమాజంలో సౌభ్రాతత్వం, ఐక్యతను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణోత్సవానికి హాజరైన వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని .

## మహానందిలో వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం









**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని మూలవిరాట్లు అయిన శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్లకు తెల్లవారుజామున విశేష పూజలతో పాటు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మూలవిరాట్లను అత్యంత సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం శ్రీ సీతారాములను వధూవరులగా అలంకరించి ఉత్సవంగా ఆలయం నుండి కళావేదికకు చేర్చారు. ఈవో ఎన్. శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు వేద మంత్రాలతో నేటి ఉభయ దాతలు బెంగుళూరు వాస్తవులు నారాయణ ప్రసాద్, కవితా దంపతులచే కల్యాణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మహానంది మండలంలోని మసీదుపురం, తిమ్మాపురం పలు గ్రామాల్లో వెలసిన శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఆలయాల వద్ద శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో సీతారాములకు ఉత్సవాన్ని నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు వడపప్పు, పానకం ప్రసాదాలుగా పంపిణీ చేశారు.

## శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో కన్నులపండువగా 'సీతారాముల కళ్యాణం'







**భక్తిపారవశ్యంలో మునిగితేలిన కర్నూలు.. వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలోని స్థానిక శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీస్సులతో, లోక కళ్యాణార్థం నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య జానకి-రాముల కళ్యాణ ఘట్టం నయనానందకరంగా సాగింది. శాస్త్రోక్తంగా కళ్యాణ ఘట్టాలు ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వేదోక్త పద్ధతిలో యజ్ఞోపవీత ధారణ, జీలకర్ర-బెల్లం, కన్యాదానం వంటి ఘట్టాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్యంగా ముత్యాల తలంబ్రాల వేడుకను చూసి భక్తులు పరవశించిపోయారు. మాల మార్పిడి అనంతరం జరిగిన బంతాట, సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరగా హారతి, మంత్రపుష్పం సమర్పించి భక్తులకు వడపప్పు, పానకం పంపిణీ చేశారు. పోటెత్తిన భక్తజనం భారీగా అన్నదానం. ఈ అద్భుత వేడుకను వీక్షించేందుకు కర్నూలు నగరం నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా 'రామనామ' స్మరణతో మారుమోగింది. కళ్యాణం అనంతరం సుమారు 2,500 మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు మరియు వాలంటీర్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. సీతారామచంద్ర స్వామి కృపాకటాక్షాలతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక కాంతితో వెలిగిపోయింది.

## ధ్వజారోహణంతో వైభవంగా శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**ఒంటిమిట్ట పల్లెవెలుగు ప్రతినిధి:**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ లగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్రబద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్టించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకణబట్టర్ శ్రీ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోల్మీలనం నిర్వహించారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేసినట్టు చెశారు. రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి ధ్వజారోహణం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు చతుర్వేద పారాయణం చేశారు. (ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు శ్రీమతి ఎ. ప్రశాంతి, శ్రీ ఎ. శివప్రసాద్, ూా. జు అమర్నాథ్ రెడ్డి ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి





కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గిట్టుబాటు ధర.

రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

దళారుల చేతుల్లో మోసపోవద్దు: ఎమ్మెల్యే మురళి నాయక్.



**కేసముద్రం, మార్చి 27**

తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన మొక్కజొన్న పంటను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందని, పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ ఎంఎల్ఏ డాక్టర్ మురళీనాయక్ అన్నారు. శుక్రవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ మొక్కజొన్న విక్రయించే రైతులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, విక్రయాలలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలని తెలిపారు. మొక్కజొన్న చివరిగింజ వరకు ప్రభుత్వం గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని, రైతులు తమ వంటలను దళారులకు అమ్మి మోసపోవద్దని కోరారు. రైతన్నలకు అండదండగా వారి వెన్నంటి ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. మండలంలో మొక్కజొన్న కోతలు ఇప్పుడే ఎక్కువయ్యాయని, రైతులు తొందరపడకుండా తమ పంటలను ఇంటి దగ్గరే ఆరబెట్టుకొని మార్కెట్ కు తీసుకురావాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. అంతేకాకుండా మండలంలో మరికొన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంఎల్ఏకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మురళీ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, కౌన్సిలర్ బానోత్ విజయ భద్రు నాయక్ లను మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిఏసిఎస్ పర్సన్ ఇంఛార్జ్ ప్రవీణ్ లు శాలువాలతో సన్మానించారు. కొనుగోలు కేంద్రాలకు మొక్కజొన్నలు తీసుకువచ్చే రైతులు తమ సరుకులను నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నాయో లేదా అని చూసుకోవాలని, సరుకులు అమ్మకానికి తెచ్చే ముందు తేమ శాతం 14 కంటే తక్కువగా ఉండేలా, తాలు, కల్తీ, పొట్టు, మట్టి పెడ్డలు, ఇతర పదార్థాలు లేకుండా శుభ్రపరిస్తే నాణ్యత పెరిగి ఆశించిన ధర రావడానికి అవకాశం ఉంటుందని, రైతులు తమ వెంట రైతు ఫోన్ నెంబర్ లింక్ ఉన్న ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంక్ పాస్ పుస్తకం, ఎంఏఓ లేదా ఏఈఓ ధృవీకరణ పత్రం(టోకెన్) తీసుకురావాలని, అంతకుముందు పంట తీసుకువచ్చే రైతు పేరు రైతు సమగ్ర సమీకరణ నివేదికలో నమోదై ఉండాలని, లేనివారు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని రైతులను వ్యవసాయాధికారులు, పిఏసిఎస్ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, జిల్లా రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీ జడ్పీటీసీ కదిర సురేందర్, సీనియర్ నాయకులు దశ్రు నాయక్, నీలం దుర్గేష్, చిలువేరు సమ్మయ్య గౌడ్, బండారు వెంకన్న, బండారు దయాకర్, ముదిగిరి సాంబయ్య, ప్రభురాణి, మార్కెట్ డైరెక్టర్ లు అయుబ్ ఖాన్, యాదగిరి, వసంత రావు, వీరన్న, కొట్టం రాము, కౌన్సిలర్ లు ధారావత్ కిషోర్, తరాల వీరేష్ యాదవ్, ఆత్మ డైరెక్టర్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వర రావు, వ్యవసాయాధికారి వెంకన్న, పిఏసిఎస్ ధన్నసరి సిఈఓ గోపాల మల్లారెడ్డి, మార్కెట్ సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రామాపురంలో నవమి వేడుకలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 28:**



నంద్యాల జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న రామాపురం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కిసాన్ మోర్చా అధ్యక్షులు డొల్లు రామకృష్ణ బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సీతారాముల కల్యాణాన్ని తిలకించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. శ్రీరాముడు జీవితాన్ని. ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన ధర్మ మార్గంలో నడవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా భారతీయ జనతా పార్టీ పేద మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధి కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టారని బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. అనంతరం గ్రామ కిసాన్ మోర్చా అధ్యక్షులు డోళ్లు రామకృష్ణ,ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి సహకారంతో రామాపురం గ్రామంలో ముగ్గుల పోటీలు, ట్రాక్టర్ రివర్స్ పందేలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మొలక మధు, భాస్కర్,రామిశెట్టి వెంకటయ్య,మద్దిలేటి, రమణయ్య, డొల్లు శంకరయ్య, బేరి హరిబాబు, డోల్లు రామకృష్ణారావు, నీలకంఠం శ్రీకాంత్, గాజుల వెంకటేష్, సాయి అన్నగారి రామకృష్ణ గండూరి సుభాష్, డోల్లు మహేష్,బింగి వెంకటేష్, ఎర్రంమోహన్, గండూరి వెంకటరమణ, చాకలి ఎల్లయ్య వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ ‘రామబాణం’: పెట్రోల్, డీజిల్ ధరలపై విపక్షాల నోళ్లు మూయించిన కేంద్రం

ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వేళ ప్రపంచం విస్తుపోయే నిర్ణయం బీజేపీ భరోసా అంటే ఇదే!

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



శ్రీరామనవమి పర్వదినం వేళ భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు అద్భుతమైన కానుకను అందించారని బిజెపి ఆంధ్రప్రదేశ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు చామకూర వీరప్ప కొనియాడారు. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలన్నీ ఇంధన ధరలను పెంచుతూ సామాన్యుడిని ఇబ్బందులకు గురిచేస్తుంటే, మోదీ మాత్రం పెట్రోల్, డీజిల్ పై సెంట్రల్ టాక్స్ డ్యూటీలను తగ్గించి తన గొప్పతనాన్ని చాటుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. ధరల తగ్గింపు – సామాన్యుడికి గెలుపు: పెట్రోల్‌పై సుంకాన్ని తగ్గించడంతో పాటు, డీజిల్‌పై ఏకంగా 10 రూపాయల మేర తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు దిగివస్తాయని వీరప్ప పేర్కొన్నారు. ఇది దేశంలోని పేద, మధ్యతరగతి వర్గాలకు కొండంత అండ అని, పరిశ్రమల అభివృద్ధికి కూడా ఊతమిస్తుందని తెలిపారు. “బిజెపి ప్రభుత్వం అంటే ప్రజలకు భరోసా.. అది మరోసారి నిరూపితమైంది“ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విపక్షాల దుష్ప్రచారానికి చెక్: పొరుగున ఉన్న పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో ఇంధనం లేక ప్రజలు అల్లోకల్లోలం అవుతున్న పరిస్థితులను చూపిస్తూ.. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు పనిగట్టుకుని దేశంలో భయాందోళనలు సృష్టించాయని వీరప్ప విమర్శించారు. “కాంగ్రెస్, కమ్యూనిస్టులు దేశానికి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తూ గోలగోల చేశారు. కానీ ప్రధాని మోదీ సైలెంట్ గా ‘రామబాణం‘ వదిలారు. ధరల తగ్గింపుతో విపక్షాల కుట్రలు పటాపంచలయ్యాయి“ అని ఘాటుగా స్పందించారు. కష్టాల్లో ఆదుకునే నాయకుడు మోదీ: దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే గొప్ప నాయకుడు మోదీ అని, ఈ శ్రీరామనవమి గిఫ్ట్ దేశ చరిత్రలో నిలిచిపోతుందని వీరప్ప పేర్కొన్నారు. ప్రజలు ఇటువంటి వాస్తవాలను గమనించాలని, విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రధాని మోదీ సాహసోపేత నిర్ణయం: పెట్రోల్, డీజిల్ ధరలపై భారీ ఊరట



మిడిల్ ఈస్ట్ యుద్ధం వేళ... దేశ ప్రజల కోసం 'తగ్గింపు' కానుక

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ భారతీయులకు భారీ ఊరటనిచ్చారు. మధ్యప్రాచ్యం (వీఱసంశ్రీవ జుఖర్) లో నెలకొన్న యుద్ధ పరిస్థితుల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు ఆకాశాన్ని తాకుతున్నా, మన దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తూ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. ధరల తగ్గింపు వివరాలు: ప్రధాని ఆదేశాల మేరకు పెట్రోల్ పై ఉన్న సుంకాన్ని దాదాపు 10 రూపాయల మేర తగ్గించగా, డీజిల్ పై గతంలో ఉన్న సుంకాన్ని పూర్తిగా రద్దు చేస్తూ కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇతర దేశాల్లో ఇంధన ధరలు 40 నుండి 50 శాతం పెరిగిన తరుణంలో, భారత్ లో ధరలు తగ్గించడం పట్ల ప్రపంచ దేశాలన్నీ ముక్కున వేలేసుకుంటున్నాయని కర్నూలు జిల్లా బీజేపీ (ాదీజ) మోర్చా అధ్యక్షుడు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు కొనియాడారు. ప్రపంచం విస్తుపోయేలా భారత్ అడుగులు: ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయుడు మాట్లాడుతూ.. “విపక్షాలు అనవసరపు విమర్శలు చేస్తున్నా, ప్రధాని మోదీ గారు మాత్రం దేశ ప్రజల సంక్షేమమే పరమావధిగా అడుగులు వేస్తున్నారు. అత్యధిక జనాభా కలిగిన మన దేశంలో ధరల ప్రభావం సామాన్యుడిపై పడకూడదన్నదే ఆయన సంకల్పం. మోదీ గారి ఈ నిర్ణయంతో భారత్ మరోసారి తన సత్తాను చాటి చెప్పింది“ అని పేర్కొన్నారు. శ్రీరామనవమి పండుగ వేళ దేశ ప్రజలకు ఈ ‘మేలు‘ చేసినందుకు కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ ాదీజ మోర్చా తరపున ప్రధాని మోదీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొని తమ హర్షం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టులకు శుభవార్త: రేపు ఉచిత వైద్య శిబిరం

కుటుంబ సభ్యులతో సహా తరలిరావాలని సమాచార శాఖ పిలుపు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ రేపు (మార్చి 28వ తేదీన) మెడికల్ క్యాంపును నిర్వహించనున్నారు. స్థానిక జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఈ వైద్య శిబిరం ఏర్పాటు కానుంది. ముఖ్య అంశాలు:వృత్తిరీత్యా ఎంతో ఒత్తిడికి లోనయ్యే పాత్రికేయుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జర్నలిస్టులే కాకుండా, వారి కుటుంబ సభ్యులు కూడా ఈ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పించారు. విజ్ఞప్తి: జిల్లాలోని పాత్రికేయ సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. సీనియర్ డాక్టర్ల పర్యవేక్షణలో జరిగే ఈ శిబిరంలో అవసరమైన ప్రాథమిక పరీక్షలు మరియు వైద్య సలహాలు అందించడం జరుగుతుంది. పాత్రికేయ మిత్రులందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఈ క్యాంపును విజయవంతం చేయాలని సమాచార శాఖ విజ్ఞప్తి చేస్తోంది. వేదిక: డి.పి.ఆర్.ఓ కార్యాలయం తేదీ: 28-03-2026

# సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పడాలి

పన్ను చెల్లింపునకు మిగిలింది.. “మూడు రోజులే“

కర్నూలు నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు నగరపాలక సంస్థకు ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు చెల్లించడానికి మిగిలింది మూడు రోజులే కావడంతో ప్రజలు ఆలస్యం చేయకుండా పన్నులు చెల్లించాలని మేనేజర్ యన్.చిన్నరాముడు కోరారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఈ నెల 31తో ముగియనున్నందున అదేరోజుతో 50 శాతం వడ్డీ రాయితీ అవకాశం సైతం ముగుస్తుందని పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు వార్డు కార్యాలయం 84, 85వ సచివాలయం, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయం, నగరపాలక కొత్త, పాత కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. చివరి వరకు వేచి ఉండకుండా సత్వరమే పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. పన్నులు చెల్లించేందుకు నగరపాలక కార్యాలయానికే రావాల్సిన అవసరం లేదని, నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయం, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయం, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహ కల్ప 92,93వ సచివాలయం, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయం, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ఈ కౌంటర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు రూ.70.30 కోట్ల ఆస్తి పన్నులు వసూలు అయ్యాయని, మిగిలిన బకాయిలను ప్రజలు జాప్యం చేయకుండా చెల్లించాలని సూచించారు.

# ఆర్డిఎస్ ఆనకట్ట వద్ద నలుగురు మృతి






**కోసిగి, మార్చి - 27 (పల్లెవెలుగు):**

మండల పరిధి అగసనూరు గ్రామ సమీపంలో తుంగభద్ర నదిలోని ఆర్డిఎస్ ఆనకట్ట సమీపంలో ఒక దురదృష్టకరమైన ప్రమాదం జరిగింది. కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా మాన్వి తాలూకా సుంకేశ్వరి గ్రామానికి చెందిన దాసరి మొహంతేష్ (30 సంవత్సరాలు) తన కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల వివాహ కార్యక్రమానికి హాజరై కందుకూరు గ్రామానికి వచ్చినారు. ఈ సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో దాసరి మొహంతేష్, అతని భార్య దాసరి రత్నమ్మ (26సం), కురిడి గ్రామానికి చెందిన అతని అక్క దాసరి ఉమావతి ఏ సంగీత (28సం), బంధువులు దాసరి శివానంద్ (20సం), దాసరి మహంతేష్ (20సం) లతో కలిసి తుంగభద్ర నది వద్దకు వెళ్లారు. నది వద్దస్నానం చేసి పరిసర ప్రాంతం చూస్తూ ఫోటోలు దిగుతున్న సమయంలో దాసరి రత్నమ్మ ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడగా, ఆమెను రక్షించడానికి ప్రయత్నించిన ఉమావతి, శివానంద్, మహంతేష్ లు కూడా నీటిలో పడిపోయి మునిగిపోయారు. ఈ సంఘటనను గమనించిన బంధువులు వెంటనే స్పందించి, నదిలో పడ్డ వారిని బయటకు తీశారు. అయితే అప్పటికే నలుగురు మృతి చెందినట్లు గుర్తించారు. మృతులు 1. దాసరి రత్నమ్మ (26సం), 2. దాసరి ఉమావతి ఏ సంగీత (28సం), 3. దాసరి శివానంద్ (20సం), 4. దాసరి మహంతేష్ (20సం) ఈ మేరకు కోసిగి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించడమైనది. సంఘటనపై దర్యాప్తు కొనసాగుచున్నది. సంఘటన స్థలాన్ని ఎమ్మిగనూరు డియస్పి ఎన్. భార్గవి మంత్రివాడ, కోసిగి సిఐ బిఏ మంజునాథ్ సందర్శించారు. ప్రజలు నదులు, చెరువులు వంటి నీటి వనరుల వద్దకు వెళ్లినప్పుడు అత్యంత జాగ్రత్తలు పాటించాలని, సెల్ఫీలు/ఫోటోలు తీసుకునే సమయంలో ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని కోసిగి పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కర్నూలులో ఘోర రోడ్డు ప్రమాదం: లారీ రూపంలో వచ్చిన మృత్యువు.. ఎల్ఐసీ ఏజెంట్ దుర్మరణం

**అనారోగ్యంతో ఉన్న కొడుకును చూసి వెళ్తుండగా విషాదం కృష్ణానగర్ ఫ్లైఓవర్ వద్ద ప్రమాదం**




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కుమారుడి ఆరోగ్యం బాగోలేదని, కన్నప్రేమతో పరామర్శించేందుకు వచ్చిన ఆ తండ్రిని మృత్యువు లారీ రూపంలో కబళించింది. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకోవడమే కాకుండా, ఒక కుటుంబాన్ని అనాథను చేసింది. నంద్యాల జిల్లాకు చెందిన ఎల్ఐసీ ఏజెంట్ షేక్ తపాలా ఖాసిం భాషా (45) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. సంఘటన వివరాలు: నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరం గ్రామానికి చెందిన షేక్ తపాలా ఖాసిం భాషా ఎల్ఐసీ ఏజెంట్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఆయన కుమారుడు, కుమార్తె కర్నూలు టౌన్‌లోని మాంటిస్సోరి ఇండస్ స్కూల్‌లో చదువుతున్నారు. కుమారుడి ఆరోగ్యం క్షీణించిందని తెలుసుకున్న ఖాసిం భాషా, ఈరోజు (శుక్రవారం) తన స్కూటీ (ఏపీ39 =ఔ 6964) పై బనగానపల్లె నుండి కర్నూలుకు వచ్చారు. స్కూల్లో పిల్లలను పరామర్శించి, తిరిగి ఇంటికి వెళ్తుండగా మృత్యువు వెంటాడింది. నిర్లక్ష్యమే ప్రాణం తీసింది: సాయంత్రం సుమారు 5:00 గంటల సమయంలో ఎన్ హెచ్ 44 రోడ్డుపై కృష్ణానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా వెళుతుండగా, బెంగళూరు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ (ఏపీ29 ఎదీ 4399) అతివేగంగా వచ్చి స్కూటీని బలంగా ఢీకొట్టింది. లారీ డ్రైవర్ చిన్న నరసయ్య అజాగ్రత్త, నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఖాసిం భాషా తలకు, శరీరానికి తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ఆసుపత్రిలో తుదిశ్వాస: ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే ప్రైవేట్ అంబులెన్స్‌కు సమాచారం అందించి, ఆయనను కర్నూలు జీజీహెచ్‌కు తరలించారు. అయితే, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ సాయంత్రం 06:08 గంటలకు ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. మృతుడి భార్య షేక్ రిజ్వానా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కన్నుల పండుగగా శ్రీ సీత రామ కళ్యాణం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన గడివేముల మండల ప్రజలు భక్తులు**




నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోగల అన్ని గ్రామంలో శ్రీరామ నవమి పండుగ సందర్భంగా కన్నుల పండగలా ముత్యాల పందిరి పల్లకి వేడుకలలో వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీరామ కళ్యాణం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ సీత రామ కళ్యాణము గుడి ఆవరణలోనే నిర్వహించడం జరిగింది రాముల వారి కళ్యాణ ఉత్సవానికి అన్ని గ్రామాల్లో ఉన్న ప్రజలు ఆలయాలలోస్వామి వారి కళ్యాణం తిలకించేందుకుఅధిక భక్తులతో ఆలయాలు భక్తులతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారూ, కళ్యాణము అనంతరము పానకం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలలోని ఆలయాలు భక్తులతో సందడిగా మారింది.

## శేషవాహనంపై శ్రీ సీతా లక్ష్మణ సమేత రఘురాముడు

**ఒంటిమిట్ట పల్లెవెలుగు ప్రతినిధి:**

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు శుక్రవారం రాత్రి శేషవాహనంపై శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్రుడు భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. ఈ వాహనసేవను దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.(ఈ కార్యక్రమంలో టిటిడి జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వి. వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవోలు శ్రీమతి ఎ. ప్రశాంతి, శ్రీ శివప్రసాద్, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి వేడుకల్లో భక్తి పారవశ్యం: సీతారాముల కల్యాణంలో పాల్గొన్న కమ్మరి పార్వతమ్మ



41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలో వైభవంగా సీతారామ కల్యాణ మహోత్సవం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని 41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. స్థానిక శ్రీ పట్టాభి సీతారామాలయంలో సీతారాముల కల్యాణ వేడుకలను భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ గారు తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. వైభవంగా కల్యాణ మహోత్సవం: వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య, మంగళ వాయిద్యాల వేదికగా సీతమ్మ తల్లి, రామచంద్రమూర్తుల కల్యాణం కనుల పండువగా సాగింది. ఈ సందర్భంగా పార్వతమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. లోక కల్యాణం కోసం జరిగిన ఈ వేడుకలో పాల్గొనడం తన అదృష్టమని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. భక్తుల కోలాహలం: సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు కాలనీవాసులు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతమ్మ వారి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నాయకులు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా




**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు.జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కర్నూలు ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు.వాహనాల తనిఖీలు...అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. సైబర్ నేరాలపై అవగాహన...ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు. రహదారి భద్రత నిబంధనలు...రహదారి భద్రతపై అవగాహన కల్పించడం , ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై చర్యలు...మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం



చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని , డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

# తినే అన్నం మీద విషం చిమ్మడమే


**పల్లె వెలుగు**

"ఎంత అమానవీయం! పేదవాళ్ల చదువుల మీద, తినే అన్నం మీద విషం చిమ్మడం. గరికపాటి నరసింహారావు అనే ప్రవచనకర్త, కనీస స్పృహ, విచక్షణ లేకుండా తూలిన ఆ మాటల్లో రెండు ప్రధానమైన విషయాలు ఉన్నాయి. ఒకటి: 'ప్రభుత్వం పుస్తకాలు ఇవ్వడం ఏంటి? యూనిఫామ్‌లు ఇవ్వడం ఏంటి? అన్నం పెట్టడం ఏంటి? చదువు చెప్పాలి కానీడ చదువుకుంటే చదువుకోమనండి, లేకపోతే మానేయమనండి.' రెండవది: 'ఇన్ని సౌకర్యాలు ఇస్తే, మళ్ళీ అందులో బల్లి పడింది, పిల్లి పడింది అని అంటారు..పడవా మరి?' ఈ మాటల్లో సామాజిక అవగాహన, స్పృహ లేవు సరికదాడ కనీస మానవత్వం, సహానుభూతి అంతకన్నా లేవు. ఇది మనసులో గూడుకట్టుకుపోయి ఉన్న పేదరికం పట్ల వ్యతిరేక భావజాలానికి నిదర్శనం. ఆకలిని అవమానించడం, బల్లి, పిల్లి పడితే పడనివ్వండి అనడంలో ఆ పసిపిల్లలు బతికితే ఏంటి? లేకపోతే పోతే ఏంటి? అనే చులకనభావం, కర్కశత్వం. ఆకలి రుచి తెలిస్తే మధ్యాహ్న భోజన పథకంలోని ఔన్నత్యం అర్థమవుతుంది. వడ్డించిన విస్తరి జీవితాలు గడిపేవారికి ఇది ఎప్పటికీ అర్థం కాదు. ఈ దేశంలో కోట్లాది కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నాయి. అంటే కూడు, గూడు, గుడ్డ అనే కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితిలో ఉన్నారు. ఈ దేశంలో 30 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన జీవించేవారు ఉన్నారు. వీరి కుటుంబాలలో సరైన తిండి లేక, పౌష్టికాహార లోపంతో ఏటా రెండున్నర లక్షల మంది పిల్లలు చనిపోతున్నారు. పేదరికం కారణంగా తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపక, తమతో పాటు కూలిపనులకు తీసుకుపోతున్నారు. యునిసెఫ్, ఎన్.ఎఫ్.హెచ్.ఎస్ నివేదికల ప్రకారం, భారత్ లోని పిల్లలలో 35 శాతం పైగా వయసుకు తగ్గ పొడవు లేరు. 19 శాతం తీవ్ర పోషకాహార లోపంతో వున్నారు. పదవ తరగతి పూర్తయ్యేలోపు పేదవాళ్ల పిల్లలు 12 నుండి 17 శాతం వరకు డ్రాపవుట్



అవుతున్నారు. అయితే మధ్యాహ్న భోజన పథకం వలన డ్రాపవుట్లు తగ్గడమే కాకుండా, హాజరు పది శాతం వరకు పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. పిల్లలు బడికి క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. పిల్లల ఆకలి అవసరాలు తీరడమే కాకుండా, పౌష్టికాహార లోపం వలన చనిపోయే పిల్లల శాతం తగ్గింది. తల్లిదండ్రులకు భారం తగ్గి వారి జీవన ప్రమాణాలు కొంత మెరుగవడానికి ఇది దోహదపడుతుంది. ఈ మధ్యాహ్న భోజన పథకం రూపొందించడంలో, అమలు చేయడంలో ఉన్నతమైన ఉద్దేశం, ఇటువంటి విస్తృత ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయి. ఆకలితో ఉన్న పిల్లవానికి చదువు చెప్పడం కాదు, ముందు అతని ఆకలి తీర్చాలి. అప్పుడే చదువును ఆకళింపు చేసుకోగలుగుతాడు. శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఆరోగ్యవంతమైన తరం తయారు కాగలుగుతుంది. అందరికీ ప్రాథమిక విద్యనందించాలని రాజ్యాంగ సవరణ చేసి, 14 సంవత్సరాల లోపు పిల్లల చదువును 'ప్రాథమిక హక్కు'గా మార్చడంలో ప్రధానమైన ఉద్దేశం ఇదే. ఇన్ని సౌకర్యాలు కల్పిస్తూ పుస్తకాలు, యూనిఫాం, భోజనం పెడితే 'ఉపెళ్లికొడుకుల్లా తయారవుతారు కానీ చదవరు' అనే వెకిలి మాటలు పేదల పట్ల చులకన భావానికి పరాకాష్ట. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టళ్లలో చదివిన పేద పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు, ప్రొఫెసర్లు, న్యాయమూర్తులు, శాస్త్రవేత్తలు, ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులుగా తయారయ్యారు, అవుతున్నారు. దీనికి వందలాది ఉదాహరణలు ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఉన్నాయి. నేను ఒక సామాన్యమైన వాడిని. గ్రామీణ ప్రాంతం, పేదరికం నుండి వచ్చిన వాడిని. ప్రభుత్వం ఇచ్చిన మధ్యాహ్న భోజనం, యూనిఫాం సౌకర్యాలు ఉపయోగించుకుని, 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వాడిని. ఈ రోజు నేను ఒక ఐ.పి.ఎస్ ఆఫీసర్ అయ్యాను. నాలాంటివారు ఎన్నో వందల మంది ఈ సదుపాయాలు ఉపయోగించుకుని ఈరోజు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. దీనివలన సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలు తగ్గించడానికి అవకాశం ఉంటుంది. కానీ, గరికపాటి వంటి వారి మాటలను సమర్థించే ఉన్మాద మానసిక స్థితిగల వ్యక్తులు పేదరికాన్ని వెక్కిరిస్తున్నారు. పేదవాడు పేదవాడిగానే మరణించాలి అనే క్రూరమైన ఆలోచనా విధానం వీరిలో కనపడుతుంది. మధ్యాహ్న భోజనం వంటి పథకాలను కేవలం ఖర్చుగా చూడకూడదు. ఇది భవిష్యత్తు మీద ప్రభుత్వం చేస్తున్న పెట్టుబడి (ఇన్వెస్ట్‌మెంట్)గా చూడాలి. ఇది అక్షర సత్యం. దీనివలన శక్తివంతమైన మానవవనరులను తయారుచేయగలుగుతాం. సమాజంలో అన్ని వర్గాలకు సమానమైన అవకాశాలు దక్కినప్పుడు, కులమతాలకు అతీతంగా ప్రతి పేదకుటుంబం ఎదిగినప్పుడు శక్తివంతమైన భారతదేశం తయారవుతుంది. ఇప్పటికే విద్యారంగంలో తీవ్రమైన అసమానతలు ఉన్నాయి. ధనవంతులకు ఇంటర్నేషనల్, కార్పొరేట్ స్కూళ్ల ద్వారా ఆధునిక, నాణ్యమైన విద్య అందుబాటులో ఉంది. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలలోని పేద పిల్లలు వారితో పోటీ పడగలగాలి. అందుకు ఇటువంటి కనీస సౌకర్యాలు చాలా అవసరం. పేదవాడి విద్యపై చేసే ఇటువంటి అహంకారపూరిత వ్యాఖ్యానాలను కేవలం వ్యక్తిగతంగా చూడకూడదు. అభ్యుదయవాదులు, మానవతావాదులు వీటిని ఖండించాలి. లేకపోతే అబద్ధమే నిజమని నమ్మే ప్రమాదం ఉంది. ఒక నిజాన్ని బతికించాలంటే, దానికి సంబంధించిన అబద్ధాన్ని అంతం చేయాలి. సత్యమేవ జయతే.

# ఎవరి కోసం ఒంటెత్తు పోకడలు



మహాత్మాగాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్.. ఇలా జాతీయనేతలు ఎవరైతేనేమి..వారంతా నేడు ఓట్లకు, ప్రభుత్వాలు కోరుకున్న ప్రాజెక్టులకు రక్షణకవచంలా పనికొస్తున్నారు. కోట్లను కొల్లగొట్టే అవకాశం ఉన్న నిర్మాణాలకు ప్రజావ్యతిరేకతను తగ్గించాలనుకుంటే దానికి ఓ సెంటిమెంట్‌ను జతచేయడానికి వాడుకుంటున్నారు. మహాత్మాగాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్.. ఇలా జాతీయనేతలు ఎవరైతేనేమి..వారంతా నేడు ఓట్లకు, ప్రభుత్వాలు కోరుకున్న ప్రాజెక్టులకు రక్షణకవచంలా పనికొస్తున్నారు. కోట్లను కొల్లగొట్టే అవకాశం ఉన్న నిర్మాణాలకు ప్రజావ్యతిరేకతను తగ్గించాలనుకుంటే దానికి ఓ సెంటిమెంట్‌ను జతచేయడానికి వాడుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన పేరుతో అదే ఉపాయంతో బాపూఘాట్ విస్తరణను జతచేసింది. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అసలు హామీలను పక్కనబెట్టి హైదరాబాద్‌లో ఉన్న మూసీ మీదకు సర్కార్ మనసు మళ్లింది. అదేమీ తక్కువ నిధులతో పూర్తయ్యే పని కాదు. రూ.లక్షా యాభై వేల కోట్ల ఖర్చుకైనా వెనక్కి తగ్గేది లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొండిగా వ్యవహరిస్తున్నారు.తెలంగాణ పర్యాటకం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే దినదిన గండంగా ఉన్నదని రోజూ పలవరించే ప్రభుత్వం మూసీ పరిసరాల అభివృద్ధి కోసం కొత్తగా అప్పులు తెచ్చి అర్జెంటుగా తలపైకి ఎత్తుకోవలసినదేమీ కాదు. మూసీ ప్రక్షాళన ఆవశ్యకమే కానీ అది దీర్ఘకాల ప్రణాళికతో కూడుకున్నది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలు, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులు, మౌలిక వసతుల కల్పన, పారిశ్రామిక అభివృద్ధితో సమాంతరంగా బడ్జెట్ పరిమితులకు అనుగుణంగా చేపట్టవలసిన ప్రాజెక్టు ఇది మూసీ పరివాహక ప్రాంతాలను ఖాళీ చేయాలని ఇండ్లకు మార్కింగ్ మొదలెట్టగానే జనం ఆ నిర్ణయంపై విరుచుకపడ్డారు. ఆ వ్యతిరేకతను గాంధీ విగ్రహంతో చల్లబరచాలనుకోవడం ప్రభుత్వ పెద్దల రాజకీయ పన్నాగం. రియల్ ఎస్టేట్‌లో భూమి విలువ పెరుగాలంటే.. ప్రజల దృష్టి అటువైపు పడడానికి కొందరు తమ వెంచర్‌లలో పార్కునో లేదా గుడినో నిర్మిసుంటారు. ఇదొక వ్యాపార లక్షణం. జాతీయ పార్టీకి నిధులు కావాలన్నా, తమ సభ్యుల ఎన్నికల ఖర్చు సర్దుబాటు కోసమైనా పాలకులకు టోకుగా ఓ ప్రాజెక్టు కావాలి. సుమారు రూ.లక్ష కోట్ల ప్రణాళిక సిద్ధం చేస్తే, అది పూర్తయ్యే నాటికి మరో రూ.యాభై వేల కోట్ల వ్యయం పెంచవచ్చు. ఆయా రాజకీయ పార్టీల నాయకులకు కూడా కాంట్రాక్టులే ఏటీఎంలు.అదేవిధంగా జాతీయ పార్టీల ఆర్థిక అవసరాలను తీర్చేందుకు వారి పాలనలో ఉన్న రాష్ట్రాలే పాడియావులు. మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓ భారీ ప్రాజెక్టును చేపడితే తప్ప ఆ జాతీయ పార్టీకి కుప్పతెప్పలుగా నిధులు సమకూరవు. అందుకే పట్టిన పట్టు వదలనట్టు మూసీ ఉద్ధరణకు పంతం మీద సీఎం ఉన్నారు. పదవి కాపాడుకోవాలంటే ఇంత మొత్తం చెల్లించక తప్పదనే అధిష్ఠానం కత్తి మెడపై ఉందేమో అనిపించేలా ఆయన మాటలు ఉంటున్నాయి.ఇండ్లకు మార్కింగ్ మొదలెట్టగానే జనం ఆ నిర్ణయంపై విరుచుకపడ్డారు. ఆ వ్యతిరేకతను గాంధీ విగ్రహంతో చల్లబరచాలనుకోవడం ప్రభుత్వ పెద్దల రాజకీయ పన్నాగం. రియల్ ఎస్టేట్‌లో భూమి విలువ పెరుగాలంటే.. ప్రజల దృష్టి అటువైపు పడడానికి కొందరు తమ వెంచర్‌లలో పార్కునో లేదా గుడినో నిర్మిసుంటారు. ఇదొక వ్యాపార లక్షణం. జాతీయ పార్టీకి నిధులు కావాలన్నా, తమ సభ్యుల ఎన్నికల ఖర్చు సర్దుబాటు కోసమైనా పాలకులకు టోకుగా ఓ ప్రాజెక్టు కావాలి. సుమారు రూ.లక్ష కోట్ల ప్రణాళిక సిద్ధం చేస్తే, అది పూర్తయ్యే నాటికి మరో రూ.యాభై వేల కోట్ల వ్యయం పెంచవచ్చు. ఆయా రాజకీయ పార్టీల నాయకులకు కూడా కాంట్రాక్టులే ఏటీఎంలు.అదేవిధంగా జాతీయ పార్టీల ఆర్థిక అవసరాలను తీర్చేందుకు వారి పాలనలో ఉన్న రాష్ట్రాలే పాడియావులు. రేవంత్ ప్రభుత్వం చెప్తున్న గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కావాలంటూ ప్రజల వైపు నుంచి ఎలాంటి డిమాండ్ లేదు. పైగా తాము రోడ్డున పడుతామని వందల కుటుంబాలు ఆందోళనలో ఉన్నాయి. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టడంతోనే రాష్ట్ర ఆదాయమంతా ఆవిరైతున్నదని అబద్ధాలు వల్లె వేస్తున్న రేవంత్ మంత్రివర్గం ఆగమేఘాల మీద మూసీ పునరుజ్జీవం ఎత్తుకోవడం సామాన్యులకు అర్థం కాని ప్రశ్నే. భూమి విలువ పెరుగాలంటే.. ప్రజల దృష్టి అటువైపు పడడానికి కొందరు తమ వెంచర్‌లలో పార్కునో లేదా గుడినో నిర్మిసుంటారు. ఇదొక వ్యాపార లక్షణం. జాతీయ పార్టీకి నిధులు కావాలన్నా, తమ సభ్యుల ఎన్నికల ఖర్చు సర్దుబాటు కోసమైనా పాలకులకు టోకుగా ఓ ప్రాజెక్టు కావాలి. మూసీ నీటి ప్రక్షాళనకు, గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు సంబంధమే లేదు. కేవలం నీటిని శుభ్రపరచేందుకు కావలసిన చర్యలు తీసుకుంటే చాలు. మురుగు నీరు, పరిశ్రమల వ్యర్థాలు మూసీలో కలువకుండా చేస్తే ఖర్చు తక్కువ, ప్రయోజనం ఎక్కువగా ఉంటుంది. అలంకరణలతో ప్రయోజనం ఉండదని, ముందుగా నది ఆరోగ్యాన్ని పునరుద్ధరించాలని నీటిరంగ నిపుణులు చెప్తున్నారు. ప్రభుత్వం ఆర్భాటంగా చెప్పుకొస్తున్న ప్రాజెక్టు నమూనా తప్పులతడక అని తేల్చిచెప్తున్నారు. చిన్న వాగులను పునరుద్ధరిస్తే మూసీ నదిలోకి ఎక్కడినుంచో నీళ్లు తెచ్చి పోసే అవసరం ఉండదు. తక్కువ ఖర్చుతో దీర్ఘకాలం నీటి సౌలభ్యం ఉంటుంది. ఇదే విషయాన్ని నిపుణులు సూచిస్తున్నారు. కానీ ప్రభుత్వ పెద్దల ఆలోచన వేరే కాబట్టి, అసలైన సూచనలను వినిపించుకోవడంలేదు. నిర్వాసితులుగా వదిలేయను. పునరావాసం కల్పిస్తాను' అని అసెంబ్లీ వేదికగా సీఎం నమ్మబలుకుతున్నారు. నిజానికి తెలంగాణ ప్రజలు రేవంత్‌ను నమ్మే పరిస్థితిలో లేరు. ఎన్నికల హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని, పార్టీని, వ్యక్తులను ప్రజలు ఎలా నమ్ముతారు? పనుల్లో ప్రాథమ్యాలు లేని ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేయవు.

# తెలంగాణలో సజావుగా పెట్రోల్ సరఫరా.. బ్లాక్ మార్కెట్ నిరోధానికి నోడల్ అధికారులు

**పల్లె వెలుగు**

హైదరాబాద్: పెట్రోలో, డీజిల్, గ్యాస్ సరఫరాకు సంబంధించి సమీక్షకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హైదరాబాద్: పెట్రోలో, డీజిల్, గ్యాస్ సరఫరాకు సంబంధించి సమీక్షకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం నిర్వహించిన వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో గ్యాస్, పెట్రోల్ సంక్షోభం తలెత్తకుండా తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీఎస్ ఆధ్వర్యంలోని కమిటీ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని ప్రధానమంత్రి మోదీ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. 33 జిల్లాల్లోనూ గ్యాస్ సరఫరా, పెట్రోల్, డీజిల్ విక్రయాలు.. బ్లాక్ మార్కెట్ నిరోధానికి కమిటీలు ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించినట్లు సీఎం తెలిపారు. ప్రాధాన్య క్రమంలో ఆసుపత్రులు, పాఠశాలలు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను పంపుతున్నట్లు సీఎం వెల్లడించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు సంబంధించి రాష్ట్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించి, పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రతి బంక్‌లో స్టాక్ ఎంత ఉంది.. ఎంత వినియోగిస్తున్నారనే దానిపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని సీఎం తెలిపారు. తెలంగాణలో సాధారణ రోజుల్లో రోజుకు 36,189 కిలో లీటర్ల పెట్రోల్, డీజిల్ వినియోగం



జరుగుతుందని.. ప్రస్తుతం 1,88,210 కిలో లీటర్ల నిల్వలు ఉన్నాయని సీఎం వివరించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతపై సోషల్ మీడియాలో అపోహలు, భయాందోళనలు కలిగించేలా పోస్టులు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారు. ఇకపై అన్నీ ఈవీ బస్సులే.. తెలంగాణలో శిలాజ ఇంధనాలపై (బొగ్గు, చమురు, గ్యాస్) ఆధారపడడం తగ్గించి ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని.. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి పెంచుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో ఈవీలపై వంద శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయించామని ప్రధానికి సీఎం వివరించారు. ఈవీల తయారీ, బ్యాటరీ ఎకోసిస్టమ్ ను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పీఎం మోదీ దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో 1.20 లక్షకుపైగా ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను రిట్రోఫిట్టింగ్ ద్వారా ఈవీలుగా మార్చే ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీలో ఇక ముందు అన్ని ఈవీ బస్సులనే వినియోగించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారు. ఇకపై అన్నీ ఈవీ బస్సులే.. తెలంగాణలో శిలాజ ఇంధనాలపై (బొగ్గు, చమురు, గ్యాస్) ఆధారపడడం తగ్గించి ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని.. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి పాల్గొన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించి, పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రతి బంక్‌లో స్టాక్ ఎంత ఉంది.. ఎంత వినియోగిస్తున్నారనే దానిపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని సీఎం తెలిపారు. తెలంగాణలో సాధారణ రోజుల్లో రోజుకు 36,189 కిలో లీటర్ల పెట్రోల్, డీజిల్ వినియోగం జరుగుతుందని.. ప్రస్తుతం 1,88,210 కిలో లీటర్ల నిల్వలు ఉన్నాయని సీఎం వివరించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతపై సోషల్ మీడియాలో అపోహలు, భయాందోళనలు కలిగించేలా పోస్టులు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారు. ఇకపై అన్నీ ఈవీ బస్సులే.. తెలంగాణలో శిలాజ ఇంధనాలపై (బొగ్గు, చమురు, గ్యాస్) ఆధారపడడం తగ్గించి ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని.. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి పెంచుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో ఈవీలపై వంద శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయించామని ప్రధానికి సీఎం వివరించారు. ఈవీల తయారీ, బ్యాటరీ ఎకోసిస్టమ్ ను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పీఎం మోదీ దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో 1.20 లక్షకుపైగా ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను రిట్రోఫిట్టింగ్ ద్వారా ఈవీలుగా మార్చే ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీలో ఇక ముందు అన్ని ఈవీ బస్సులనే వినియోగించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com